



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States






సంపుటి : 24 | సంచిక : 61 | ది.2-5-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణాన్ని ప్రారంభించడంతో పాటు
రాష్ట్రంలో రోడ్లు, రక్షణ, రైల్వే & పారిశ్రామిక మౌలిక రంగ ప్రాజెక్టుల
శంకుస్థాపన మరియు జాతికి అంకితం చేసేందుకు వస్తున్న

గౌరవ భారత ప్రధాని

## శ్రీ నరేంద్ర మోదీ గారికి

స్వాగతం... సుస్వాగతం!

గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి

## శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి

సమక్షంలో జరగనున్న ఈ చారిత్రాత్మక
వేడుకకు అందరికీ ఆహ్వానం

స్థలం : వెలగపూడి; తేదీ : మే 02, 2025; సమయం : మధ్యాహ్నం 3 గంటలకు

**రాజధాని రైతులకు కుటుంబ సమేతంగా ప్రత్యేక ఆహ్వానం**

ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక...
అందరికీ భరోసా కల్పించే భవిష్యత్ నగరం
రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల
సమగ్ర అభివృద్ధికి సంపద సృష్టి కేంద్రం
మన అమరావతి-మన రాజధాని





**తెలుగువారి కలల సాకారం... అమరావతి అజరామరం**

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**అమలాపురం,మే 1 (వార్తాప్రభ) :** మేడే సందర్భంగా అమలాపురం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కేకేసి రాష్ట్ర అధికార ప్రతినిధి వంటెద్దు బాబి మాట్లాడుతూ ఎందరో కార్మికుల శ్రమ ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న హక్కులని,మహిళా కార్మికులకు ప్రత్యేక హక్కులను రాజ్యాంగంలో పొందుపరచారని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో కార్మికుల కోసం 8గంటలు పని దినాన్ని పొందుపరిచారని అన్నారు. స్వీట్లు పంచి మేడే శుభాకాంక్షలు కార్మికులకు తెలిపారు.రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలేశ్వరపు రాధాకృష్ణ,పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముల్లేటి వెంకటేశ్వరరావు, అమలాపురం ఆటో యూనియన్ సభ్యులు కొప్పుల భాస్కరరావు, పి. శ్రీను,ఎస్. సత్యనారాయణ పాల్గొన్నారు.

## హోమియోపతి వైద్యంలో అన్ని రకాల వ్యాధులకు చక్కని చికిత్స ఉంది: డాక్టర్ మోహన్



**అమలాపురం,మే 1 (వార్తాప్రభ) :** హోమియోపతి వైద్యంలో అన్ని రకాల వ్యాధులకు చక్కని వైద్య చికిత్స ఉందని ప్రముఖ హోమియోపతి వైద్య నిపుణులు డాక్టర్ బి.ఎస్.మోహన్ అన్నారు. స్థానిక కాలేజీ రోడ్డు నందలి భోగరాజు వీధిలో డాక్టర్. విస్సా. ఎస్.దయానిధిచే నూతనంగా స్థాపించిన సమగ్ర హోమియో క్లినిక్ ను ఆయన గురువారం ప్రారంభించారు. స్వల్పకాలిక,దీర్ఘకాలిక వ్యాధులకు ఏవిధమైన ఇబ్బందులు లేని చికిత్స హోమియో వైద్యంలో లభిస్తుందని ఈ సందర్భంగా డాక్టర్ దయానిధి తెలిపారు. హోమియో వైద్యానికి ప్రజలలో ఆదరణ పెరిగిందినీ,హోమియో వైద్యం ద్వారా పలు దీర్ఘకాలిక వ్యాధులు నుంచి ప్రజలు ఉప సమనం పొందుతున్నారనీ డాక్టర్ విస్సా దయానిధి పేర్కొన్నారు.క్లినిక్ ప్రారంభోత్సవానంతరం, వైద్య సేవలను ప్రారంభించారు.

## మేడే శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ రాజగోపాల్ (రూప శ్రీ )దంపతులు



**విస్సన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాజగోపాల్ అకిరెడ్డి డాక్టర్ రూపశ్రీ పిండి ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా అందరికీ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు తమ హాస్పిటల్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని 8 గంటల నుండి రెండు గంటల వరకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు చెప్పారు కన్సల్టేషన్ ఫీజు ఉచితమని పరీక్షలలో 50% మాత్రమే తీసుకుంటామని కోతలేని ఆపరేషన్లు తమ ప్రత్యేకత అని అన్ని రకాల కేసులు 20x7 సమయాలలో క్షణాలలో వైద్య సేవలు అందిస్తామన్నారు డాక్టర్ రూప శ్రీ పిండి ఆధ్వర్యంలో చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలకు అందుబాటులో ఉన్నారని అప్పుడే పుట్టిన పిల్లలకు ప్రత్యేక చెకప్ ఫోటో థెరపీ ఐసీయూ సౌకర్యం కూడా అందుబాటులో ఉన్నదన్నారు అన్ని రకాల మైనర్ మేజర్ ఆపరేషన్లు కామెర్లు కిడ్నీ రాళ్లు వరిబీజం అపెండిసైటిస్ హెర్నియా అన్ని రకాల గడ్డలు ఫైల్స్ ఫిస్టుల మరియు ఫిషర్ ఆపరేషన్లు నొప్పి లేకుండా ఒడుగులు కాళ్ల నరాల వాపులు డయాబెటిక్ ఫుట్ తదితర వైద్య సేవలు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మరిన్ని వివరాలకు సంప్రదించవలసిందిగా వారు చెప్పారు

## ఘనంగా మే డే సంబరాలు




**విస్సన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సిపిఎం సిపిఐ సిపిఎంఎల్ తదితర పార్టీల అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మేడే సంబరాలను ఘనంగా నిర్వహించారు భవన నిర్మాణ కార్మికులు సిఐటియు అనుబంధశాఖ పరిధిలోని ఇతర సభ్యులు తొలుత భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు

## పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు బహూకరణ..

**చల్లపల్లి : అవనిగడ్డ,మే 1 (వార్తాప్రభ) :** కార్మిక దినోత్సవం ( మే డే) సందర్భంగా స్థానిక విజయా అయిల్ కంపెనీ నిర్వాహకులు దింటకుర్తి శ్రీరంగ నాయకులు దాతృత్వంతో గ్రామ పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు బహూకరించారు. చల్లపల్లి గ్రామ పంచాయతీ పారిశుధ్య, వాటర్ వర్క్స్, కార్యాలయ సిబ్బంది మొత్తం 55 మందికి అందచేశారు. మహిళలకు చీరలు, పురుషులకు ప్యాంట్, షర్ట్ లను రంగారావు కుమారుడు దింటకుర్తి రవికుమార్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారిల చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యదర్శి పీవీ.మాధవేంద్ర రావు, వేముల శ్రీనివాసరావు, హరి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సిసి ఆధ్వర్యంలో అమరావతి,పోలవరం త్వరితగతిన పూర్తి కావాలని ప్రత్యేక ప్రార్థనలు




**కాకినాడ,మే 1 (వార్తాప్రభ) :** రాష్ట్రాభివృద్ధితో పాటు అమరావతి,పోలవరం ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని కోరుతూ నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.కాకినాడ పల్లంరాజు నగర్ రోడ్డు నెంబర్ 1లో ఫెయిత్ ఫెలోషిప్ టెంపుల్ బిషప్ పి.ఎస్.లాజరస్ ఆధ్వర్యంలో అమరావతి,పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలు వేగంగా జరగాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్,కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు, రాజ్యసభ సభ్యులు సానా సతీష్,ఇతర మంత్రులు,అధికారుల క్షేమం కోసం వంద మంది సేవకులతో సుమారు రెండు గంటలపాటు ప్రార్థనలు చేయడం జరిగిందని ఎన్‌సీసీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్,నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాస్టర్ మోసా అబ్రహం తెలిపారు. గౌరవ వేతనం విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై కృతజ్ఞతలు కలిగి ఉంటామని,వివిధ క్రైస్తవ సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దైవ వర్తమానం పాస్టర్ నతన్ అందించగా బిషప్ పి. ఎస్.లాజరస్ ప్రార్థన చేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ప్రెసిడెంట్ హెలెన్ ప్రభాకర్, సిటీ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ శ్రీ ఫణి,పాస్టర్ పి.సాల్మన్ రాజు,అగమన రాజు,నక్కా షాలేం రాజు.బిషప్ ప్రేమ భూషణం,పాస్టర్ సురేష్ జాన్సన్,పాస్టర్ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం

**మైలవరం,మే 1 (వార్తాప్రభ) :** సిఐటియు ఆధ్వర్యంలో మైలవరం మండల వ్యాప్తంగా అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మేడే) ఘనంగా నిర్వహించారు. మైలవరం పట్టణం, పుల్లూరు, చంద్రగూడెం, గణపవరం,వెల్వడం, మొరుసుమల్లి,మంగాపురం గ్రామాలలో కార్మికుల జెండా ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్. సుధాకర్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని ప్రభుత్వం మళ్ళీ 12 గంటలు పని విధానం తీసుకొస్తే కార్మికోద్యము తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.మరోవైపు కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ కార్పొరేట్ యాజమాన్యాలకి అనుకూలంగా మోడీ ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గమని లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మిక చరిత్రలో 1886 చికాగోలోని కార్మిక తిరుగుబాటు ఉద్యమం కార్మిక ఉద్యమాన్ని మలుపుతిప్పిందని 12 గంటల పని విధానాన్ని కీ వ్యతిరేకంగా అమెరికా చికాగో నగరంలో పోరాడి 8 గంటల పని దినాలు సాధించుకున్న ఘన చరిత్ర ఉందన్నారు, మోడీ ప్రభుత్వం చరిత్ర తెలుసుకోకుండా కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు, అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ వారంలో ఐదు రోజులు ఏడు గంటలు చొప్పున పని చేయాలని తీర్మానించిందని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాల లాభాల కోసం దీనిని అమలు చేయడం విఫలమయ్యాని దుయ్యబట్టారు.లేబర్ కోడ్స్ కి వ్యతిరేకంగా, కనీస వేతనం 26,000 సాధనకై ఈనెల 20వ తేదీ దేశవ్యాప్తంగా కార్మికులంతా సమ్మె చేస్తున్నారని మేడే సందర్భంగా సమ్మె సైరన్ మోగిస్తున్నామని అన్నారు, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కార్మికుల పట్ల తమ నిర్లక్ష్య వైఖరిని విడనాడి కార్మికుల పోరాడి




సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సమగ్రంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తెనాలి నరసింహారావు, శ్రీనివాసరావు, వాసు, స్వామి దాస్, ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల నాయకులు వరప్రసాద్, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరమ్మ, శివ, హాకర్స్ యూనియన్ నాయకులు శివ, బాబురావు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు పి జ్యోతి, ముఠావర్కస్ యూనియన్ నాయకులు మారేశ్వరరావు, మార్కెట్ ముఠా నాయకులు చంటి, సివిల్ సప్లై యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ మండల శాఖ కార్యదర్శి వాడపల్లి వసంతరావు భవన నిర్మాణ, పంచాయితీ, ముఠా, ఆశ, అంగన్వాడి, పెయింటింగ్, హకార్స్, సివిల్ సప్లై, రైతు బజార్ ముఠా, ఎలక్ట్రిసిటీ, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు,వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య, విద్యుత్ మరియు జలమండలి కార్మికులను సన్మానించిన "భేరి"



**హైదరాబాద్,మే 1 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీలో మే దినోత్సవం సందర్భంగా నేతాజీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 1 వ తేదీన అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవంతో ఏకీభవిస్తాయి. ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం, కార్మికుల ఐక్యతను గుర్తిస్తాయి అని అన్నారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచాని కంతటికీ కొత్త వెలుగును అందించారన్నారు. మే డే సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు, విద్యుత్ కార్మికులకు మరియు అదే విధంగా జలమండలి కార్మికులకు నేతాజీ నగర్ కాలనీ అసోసియేషన్ తరపున కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ప్రతినిత్యం కాలనీలో సేవలందిస్తున్నా వారికి అసోసియేషన్ తరపున సన్మానం చేయడం జరిగింది. కార్మికులకు యజమానులు మరియు కాంట్రాక్టు సిబ్బంది మరియు యజమానులు తగిన పనికి తగ్గ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాలు టెంపర్వరిగా చేస్తున్న కార్మికులకు రెగ్యులర్ చేయాలని వారికి శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాలకు ఈ సందర్భంగా "భేరి"డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ , ఉపాధ్యక్షులు రాయుడు, యువజన విభాగం అధ్యక్షులు డీజే భవన్, లవన్ చారి, మరియు అసోసియేషన్ సభ్యులు జిహెచ్ఎంసి స్లీపర్ లక్ష్మమ్మ గారికి దాస్ కి, విద్యుత్ కార్మికుడు చరణ్ నాయక్ నీ ఘనంగా సన్మానించడం జరిగింది

# మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం అందరి పై ఉంది : యార్లగడ్డ

**గన్నవరం,మే 1 (వార్తాప్రభ) :** ప్రస్తుత పరిస్థితుల్లో మృత భాషగా మారుతున్న మన మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానికులు వేములపల్లి ఉమామహేశ్వరరావు (బోస్) తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన తెలుగు తల్లి విగ్రహాన్ని బుధవారం రాత్రి యార్లగడ్డ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే వారందరికీ తెలుగు తల్లి అమ్మలాంటిది అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలుగు తల్లి ఆత్మ శోభించిందని పేర్కొన్నారు. విదేశీయులు సైతం మెచ్చుకున్న తెలుగు భాష ప్రస్తుతం కనుమరుగయ్యే పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతులు రాంనాథ్ కోవింద్, అబ్దుల్ కలాం, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులంతా మాతృభాషలోనే చదువుకుని అత్యున్నత శిఖరాలకు చేరుకున్నారని తెలియజేశారు. జపాన్, చైనా తదితర ప్రపంచంలోని చాలా దేశాల ప్రజలు మాతృభాషలోనే మాట్లాడుతారని కానీ మన తెలుగు వారు మాత్రం ఇంగ్లీషులో మాట్లాడటం బాధాకరమన్నారు. మాతృభాష ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి తెలుగుకు పూర్వం వచ్చేలా కృషి చేయాలని కోరారు. పాఠశాల లో తెలుగుతల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల్లో



తెలుగు భాష పట్ల మమకారాన్ని పెంపొందిస్తుందని అభిప్రాయపడ్డారు. సొంత నిధులతో విగ్రహం ఏర్పాటు చేసిన బోస్ ను అభినందించారు. ఈ సందర్భంగా బృంద నృత్యం లో గిన్నిస్ బుక్ లో స్థానం సాధించిన లిఖిల సిరి, విభిన్న అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యార్లగడ్డ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. రమాదేవి, టిడిపి నాయకులు గూడవల్లి నరసయ్య, సర్నాల బాలాజీ, బొప్పన హరికృష్ణ, మాదల నాని బాబు, కోనేరు సందీప్, బండి నాని తదితరులు పాల్గొన్నారు.

# మేడే జెండాను ఎగరవేసిన ఎస్సై రాజు



**కంచికచర్ల,మే 1 (వార్తాప్రభ) :** డ్రైవర్లు మద్యం సేవించి తమ వాహనాలను అప్రమత్తంగా నడపరాదని కంచికచర్ల ఎస్సై రాజు పేర్కొన్నారు. కార్మికుల దినోత్సవం (మేడే) పురస్కరించుకొని కంచికచర్ల మండల పరిధిలోని పరిటాల గ్రామంలో ఇంద్రసేన రథసారథి ఎన్టీఆర్ జిల్లా డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆయన షేక్ కాజా వేముల సహదేవ రావు ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన మేడే వేడుకలలో ముఖ్యఅతిథిగా కంచికచర్ల ఎస్సై పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలత ఇంద్రసేన రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఎస్సై తన చేతులతో ప్రారంభించారు. అనంతరం మేడే జెండాను ఎస్సై ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన ఎస్సై రాజు ఈ సందర్భంగా డ్రైవర్ అండ్ క్లీనర్స్ తో మాట్లాడుతూ ఏ వృత్తి అయినా దైవంతో సమానమని అయితే డ్రైవర్ వృత్తి కూడా సంఘంలో ప్రధానమైనది అన్నారు. డ్రైవర్లు మద్యం సేవించి తమ వాహనాలు నడప రాదు అని ట్రాఫిక్ రూల్స్ ను విధిగా పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగితే వారి వెనకాల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఆ కుటుంబాలు వీధిన పడే అవకాశాలు మే%శీ%డుగా ఉన్నాయని అందుకు వాహనాలు నడిపే ముందు తగు జాగ్రత్తలతోపాటు ఎటువంటి మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయరాదనిఎస్సై తెలియజేశారు. ఇటీవల పరిటాల గ్రామం నందు డ్రైవర్ కే. నరసింహారావు కు ప్రమాదం వాటిల్లగా వారి స్వగృహానికి వెళ్లి ఆ కుటుంబానికి ఇంద్రసేన రథసారథి అసోసియేషన్ సంఘ నాయకులు షేక్ కాజా వేముల సహదేవరావు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంద్రసేన రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ సంఘ నాయకులు షేక్ కాజా వేముల సహదేవరావు మాట్లాడుతూ మా డ్రైవర్లకు, క్లీనర్స్ కు ఈ సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జాయింట్ సెక్రెటరీ దున్న సురేష్ ఉపాధ్యక్షులు వేముల రామారావు ట్రెజరర్ ఎస్ కే జానీ సైదా కమిటీ మెంబర్స్. డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో నేటి నుంచి ప్రవేశాలకు దరఖాస్తు




**గూడూరు,మే 1 (వార్తాప్రభ) :** 2025–26 విద్య సంవత్సరాలకు గాను గూడూరులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకులం బాలికల పాఠశాల(ఇంగ్లీష్ మీడియం) కు ప్రవేశ దరఖాస్తు పెద్దూలు విడుదల చేయడం జరిగిందని ప్రిన్సిపల్ మేరీ ప్రియాంక తెలియజేశారు. దీని ప్రవేశం కొరకు కేవలం ఎస్టీ యానాది ఎరుకల కులములకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అని తెలిపారు. పాఠశాలలో ఉన్న ఖాళీలు కన్నా ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన యడల అభ్యర్థుల ఎంపికను ఐటీడీఏ టిటిడబ్ల్యూఏ ప్రాజెక్టు అధికారి సమక్షంలో లాటరీ పద్ధతిలో జరుగునని ఆమె తెలిపారు. ప్రవేశ దరఖాస్తు విషయంలో ఏటువంటి సందేహాలు ఉన్న ప్రిన్సిపల్ ను సంప్రదించవలెను అలానే 6305315540,9381646790 నెంబర్లు ద్వారా అయిన సంప్రదించొచ్చని తెలిపారు.

## ప్లాస్టిక్ టబ్లు పంపిణీ చేసిన గ్రామ సర్పంచి సాదుపాటి



**విస్సన్నపేట,మే 1 (వార్తాప్రభ) :** బోధకాలు వ్యాధి రోగులకు ప్లాస్టిక్ టబ్ లను గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు పంపిణీ చేశారు కృష్ణాజిల్ల మలేరియా అధికారుల ఆదేశాలు ప్రకారం తెల్లదేవరపల్లి పిహెచ్ సి పరిధిలోని గ్రామాలకు పైలేరియా శానిటేషన్ కిట్లు పంపిణీ చేశారు . మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస రావు సబ్ యూనిట్ అధికారి బాబావలి మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు

## పెంచిన పెన్షన్లతో అవ్వ తాతల కళ్లల్లో ఆనందం... కాగిత కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను, మే 1 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం చిన్న పాండ్రాక, ఇంతేరు గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రూ.1000 పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకుందని, కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట మేరకు రూ.4000 పెన్షన్ ఇచ్చారని తెలిపారు. రు. 4 వేల రూపాయలు తీసుకుంటున్న అవ్వ –తాత ల కళ్ళల్లో ఆనందం కనబడుతోంది.. దివ్యాంగుల కుటుంబాల్లో ఆర్థిక భరోసా చూస్తున్నాం అని అన్నారు కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాల అభివృద్ధి, బడుగు,బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా "మే డే " వేడుకలు




**మచిలీపట్నం,మే 1 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం "మే డే" సందర్భంగా ఐ.సి.ఈ.యూ. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ బడింది. "మేడే "ను పురస్కరించుకొని స్థానిక జీవిత బీమా డివిజనల్ కార్యలయం వద్ద యూనియన్ అధ్యక్షులు జె. సుధాకర్ పతాకాన్ని ఆవిష్కరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం జరుపుకుంటున్న "మేడే" ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని పేర్కొన్నారు. 44 కార్మిక చట్టాలను,4 లేబర్ కోడ్ లు గా మార్చి అమలు చేయాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సమంజసం కాదని విమర్శించారు.కార్మిక వర్గం త్యాగాలతో సాధించుకున్నచట్టాలను రద్దు చేయాలని చేస్తున్న ప్రయత్నాలకు నిరసనగా మే 20 వ తేదీన దేశ వ్యాప్తంగా కొట్లాది మంది కార్మికులు సమ్మె చేస్తున్నారని, ఈ సమ్మె ను జయప్రదం చెయ్యాలని పిలుపు ఇచ్చారు. అధిక ధరలు, నిరుద్యోగం వంటి వాటిని అరికట్టాలని, ప్రభుత్వ ప్రయివేటికరణ విధానాలను వ్యతిరేకించాలని కోరారు. యూనియన్ పతాకం ఆవిష్కరణ, నాయకుల సందేశాలు అనంతరం జీవిత బీమా కార్యాలయం నుండి కోనేరు సెంటర్ వరకు పట్టణం లోని ప్రధాన వీధులలో నిర్వహించిన "వెహికల్ ర్యాలీ " పట్టణ ప్రజలను విశేషంగా ఆకర్షించింది.ఈ కార్యక్రమానికి యూనియన్ నాయకులు జె. సుధాకర్, జి. కిషోర్ కుమార్, డి. వాసు, ఎల్. రాజశేఖర్, ఏ. శ్రీనివాస్, వై స్వామినాథ్,పి. నాగయ్య,బి.. మాధుర్ తదితరులు నాయకత్వం వహించారు.

## రెడ్ క్రాస్ కృష్ణా జిల్లా శాఖ సర్వ సభ్య సమావేశం వాయిదా !

**గుడివాడ,మే 1 (వార్తాప్రభ) :** శ్రీయుత జనరల్ సెక్రటరీ & సిఈఓ ఆంధ్రప్రదేశ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, విజయవాడ వారి సూచనల ప్రకారం కృష్ణా జిల్లా ప్రస్తుత జిల్లా బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ పదవీకాలం 04.05.2025న ముగుస్తున్నందున, ఐఆర్‌సిఎస్, కృష్ణా జిల్లా శాఖ యొక్క నూతన మేనేజింగ్ కమిటీని ఏర్పాటు చేయుట కొరకు తేది 02.05.2025న మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో అందరూ పాట్రన్‌లు, వైస్–పాట్రన్‌లు, లైఫ్ సభ్యులు మరియు లైఫ్ అసోసియేటిల నిర్వహించవలసిన జనరల్ బాడీ సమావేశము వాయిదా పడినదని తెలియజేయటమైనది. తదుపరి తేది మరల తెలియజేయబడును.

# సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మేడే వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం మే 1 (వార్తాప్రభ)** 139 వ మే డే సందర్భంగా సుజాతనగర్ మండల కేంద్రంలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో మే డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు సుజాతనగర్ మెయిన్ సెంటర్ గొల్లగూడెం నిమ్మలగూడెం కొమటపల్లి రాఘవపురం సింగభూపాలెం అంజనాపురం గరీబ్ పేట నాయకులగూడెం జాప్ల తండా పలు గ్రామాలలో మే డే సందర్భంగా సిపిఐ ఏఐటియుసి జెండా ఆవిష్కరణ చేశారు ప్రపంచ కార్మికులారా ఐక్యత వర్ధిల్లాలి అంటూ ప్రధాన సెంటర్లలో ఎర్రజెండాలను చేతపట్టి బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో సిపిఐ మండల కార్యదర్శి భూక్య దసురు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల హక్కుల కోసం శ్రామికుల శ్రమ దోపిడీ నుండి పోరాడింది ఎర్రజెండా అన్నారు మే డే సందర్భంగా సుజాతనగర్ మండలంలోని జమలతండ గ్రామపంచాయతీలో వివిధ పార్టీల నుండి సిపిఐ పార్టీ లోకి30 కుటుంబాలు చేరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాములు తాళ్ల వెంకటేశ్వర్లు పొదిల శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ మూడు గణేష్ రైతు సంఘం ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు నాయకులు తాళ్లూరి ధర్మారావు ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ సిపిఐ నాయకులు బొడ్డు కేశవరావు వీర్ల దుర్గాప్రసాద్ మేకల వెంకటేష్ కుమారి కృష్ణ ముక్కెర మురళి శ్రీను దండు సురేష్ దండి నరసింహారావు భాగం శశికాంత్ సిపిఐ నాయకులు కార్యకర్తలు కార్మికులు అమాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సెంట్రింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



**కూకట్ పల్లి, మే 1(వార్తాప్రభ):**జగద్గిరిగుట్ట సెంట్రింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకలల్లో ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్. గురువారం జగద్గిరిగుట్ట చౌరస్తా లో ఏర్పాటు చేసిన జండా వద్ద కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచంలో కార్మికులందరూ తమ హక్కుల సాధన దినోత్సవం గా మే 1 తేదీన కలిసి మెలిసి జరుపుకునే పండగ మే డే అని అన్నారు.ఈ కార్యక్రమంలో కేశవులు,మాజీ అధ్యక్షులు దుబాయ్ రాజు, మానయ్య, మాజీ ఉపాధ్యక్షులు శ్రీను, నరసింహ రాజు, సెంట్రింగ్ యూనియన్ నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కష్టజీవి కృష్ణకు ప్రతిష్టాత్మక అవార్డు!!

**సింగరేణిలో 35 ఏళ్ల చెమట చుక్కలకు ప్రత్యేక గుర్తింపు**
**సీఎం చేతులపై శ్రమశక్తి అవార్డు అందుకున్న అరగంటి**
**కార్మిక క్షేత్రంలో వ్యక్తం అవుతున్న హర్షాతిరేఖాలు**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 1 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి కష్టజీవి కృష్ణకు ప్రతిష్టాత్మక అవార్డు లభించినది. ఈ మేరకు గురువారం హైదరాబాదులోని అవార్డు అందజేత కార్యక్రమంలో సీఎం చేతులపై శ్రమశక్తి అవార్డు అందుకున్నారు అరగంటి. సింగరేణి సంస్థలో గత 35 సంవత్సరాలుగా వివిధ హొదాలలో విశిష్ట సేవలు అందించిన అరగంటి కృష్ణ నూటికి నూరు శాతం శ్రమశక్తి అవార్డుకు అర్హుడని పలువురు ప్రశంసించారు. 35 ఏళ్లుగా సింగరేణి సంస్థలో చిందిస్తున్న చెమట చుక్కలకు ప్రత్యేక గుర్తింపు రావడం పట్ల అభినందనలు వ్యక్తం అవుతున్నాయి. ఎంపిక చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మంత్రి శ్రీధర్ బాబు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. అరగంటి కృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు స్వీకరించడం పట్ల కార్మిక క్షేత్రంలో హర్షాతిరేఖలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సందర్భంగా జనగామ శ్రీనివాస్ గౌడ్, ధీటి బాలరాజ్, సన్నీ, రమేష్, కనకయ్య, శరత్ తదితరులు శ్రమ శక్తి అవార్డు గ్రహీత కృష్ణకు సందర్భ సన్నివేశంలో అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇంటికోసం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన

**సూర్యాపేట, మే 1 (వార్తాప్రభ ప్రతినిధి):** తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన భయ్యా కనకయ్య ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో తన పేరు రాకపోవడంతో మనస్థాపానికి గురై వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు,, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నచ్చజెప్పి కిందకు దించి వివరాలు సేకరించి పోలీస్ స్టేషన్ కు తరలించారు..

# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అన్నివేళలా అందుబాటులో ఉంటా

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**





**శేరిలింగంపల్లి,మే 1 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ "మార్నింగ్ వాక్" చేపట్టారు.పలు సమస్యలు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ప్రజలకు చేరువగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసేందుకు మార్నింగ్ వాక్ ఉపయోగపడిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం కార్యక్రమంలో భాగంగా స్థానిక రేషన్ షాపులో సక్రమంగా పంపిణీ జరుగుతుందా లేదా అని కార్పొరేటర్ ఆరాతీశారు. అనంతరం సన్న బియ్యం పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారి ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజ్, రోడ్డు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు కార్పొరేటర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, పాపిరెడ్డి నగర్ ప్రెసిడెంట్ బద్దం కొండల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,వార్డ్ మెంబర్ రాంబాబు,ప్రభాకర్ రెడ్డి, రమణయ్య,లింగారెడ్డి దానయ్య, వరదరాజులు,అనిల్,విజయ్,మహంకాళి రావు,రాజేశ్వర్,చిన్న, మాధవ,శంకర్ గౌడ్, ఆంజనేయులు,ఝాన్సీ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులను సన్మానించిన పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, మే 1 (వార్తాప్రభ):** వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కార్యదర్శి ఆర్.రామచంద్ర రావు ఆధ్వర్యంలో మే డే కార్మికుల దినోత్సవం ఏర్పాటు కార్యక్రమానికి పారిశుద్ధ కార్మికులు మరియు కాలనీలో వివిధ పనులు చేసే కార్మికులు సమక్షంలో నిర్వహించడం జరిగింది.కమిటీ సభ్యులు కాలనీవాసుల సమక్షంలో పారిశుద్ధ్య కార్మికురాలు వెంకటమ్మ చే కేక్ కట్ చేయించి మిఠాయిలు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులు కర్షకులతో మేము ఎల్లప్పుడు కాలనీలో కలిసి మెలిసి పనులు చేయించుకుంటూ ముందుకెళ్తున్నాం అలాంటి కార్మికులకు సన్మానం చేయటం మాకు ఎంతో గర్వకారణంగా భావిస్తున్నాము కార్మికులను మేము సమాజంలో గౌరవించి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంగల్ రెడ్డి,జి.ప్రసాద్,మహేష్ రెడ్డి,వెంకటేశ్వరరావు,శ్రీధర్ నాగేందర్ రెడ్డి,సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి,కిషోర్ గ్రానైట్ సూర్యనారాయణ,మూర్తి,మాధవ్ లక్ష్మీనారాయణ కార్మికులు రవీందర్ నాయక్ అనసూయమ్మ శ్రీను భాస్కర్ సూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి చర్చలు జరపాలి

**-139 వ మేడే సందర్భంగా**
**ఆపరేషన్ కగారును ఎత్తివేసి, ఆదివాసుల జీవించే హక్కును పరిరక్షించాలని ఐ.ఎఫ్.టి.యు. డిమాండ్.**



**జవహర్ నగర్,మే,01:(వార్తా ప్రభ)** మే-1 నుండి 30 వరకు మధ్యభారతంలో జరుగుతున్న మారణహోమ నివాణకు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ, ఎర్రజెండాలు ఏగురవేయాలని ఇఫ్టూ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో బాగంగా స్థానిక బాలాజీనగర్, కేసీఆర్ కూరగాయల మార్కెట్ వద్ద మేడే అరుణ పథాకాన్ని పిఓడబ్ల్యూ(విముక్తి) ఎం.పుణ్యవతి, ముస్లిం వెల్ఫేర్ కమిటీ మహ్మద్ పాషామియా సంయుక్తంగా కలిసి ఆవిష్కరించారు. 2025, మే-1, గురువారంరోజు ఎం.పుణ్యవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇఫ్టూ షేక్ షావలి, బడిగే వెంకటేష్, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, ముస్లిం కమిటీ టి.కాలేషా, టివిఐవి మబ్బుబాలు, రవీందర్, ధక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్యా మహ్మద్ రషీద్ ద్రావిడ తదితరులు ప్రసంగిస్తూ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని, 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చిన చట్టాన్ని రద్దు, కనీస వేతనం 28 వేలు, స్త్రీ-పురుషులకు సమాన పనికి సమాన వేతనం లాంటి తదితర డిమాండ్ల సాధనకు ఉద్యమించాలని కోరారు. తిండికి, బట్టకు, గుడ్డకు నోచుకోని నిరుపేద సామాన్య ప్రజానీకం మేడే కార్మికవర్గం అందించిన పోరాట స్ఫూర్తితో వర్గపోరాటాల ద్వారానే ప్రజల మౌళిక సమస్యలు పరిష్కారం అవుతాయనే విషయాన్ని గ్రహించి, కార్మిక, కర్షక, విద్యార్థి, మేదావులతో కలిసి సంఘటితంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని విజ్ఞప్తి చేశారు. శోహేల్, సైయద్, గౌస్, సత్తార్, కైసర్, చంద్రమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం చేసేందుకే రిజర్వేషన్లు

**కులగణన చేపట్టడాన్ని స్వాగతిస్తున్నాం**
**ప్రభుత్వ విప్ లక్ష్మణ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి**
**రాహుల్, ఖర్గే, సిఎం, పీసీసీ చీఫ్ చిత్రపటాలకు జగిత్యాల లో పాలాభిషేకం**



**జగిత్యాల,మే 01(వార్తా ప్రభ) :**సామాజిక న్యాయం చేసేందుకే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్స్ తోనే నిమ్న వర్గాలు ఫలాలు పొందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే, డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి, తాజా మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి లు అన్నారు.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటాలకు నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లు మాట్లాడుతూ రాహుల్ గాంధీ గత ఎన్నికల ప్రణాళికలో కుల గణన చేపడుతామని హామీ ఇవ్వడం తోపాటు కుల గణన చేపట్టాలనే రాహుల్ గాంధీ డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి కుల గణన చేపడుతామని ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.కుల గణన తోనే ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారికి జనాభా వివరాలు వెల్లడవుతాయని చెప్పారు.,సమాజంలోని నిరుపేద వర్గాలకు న్యాయం చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ కులగనన అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చిందనీ,జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ మేరకు జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ విధి లేని పరిస్థితుల్లో కులగన చేపట్టాలని ముందుకు రావడం జరిగిందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే నిబంధనలను సవరించి ప్రస్తుతం బలహీన వర్గాలకు అమలు చేస్తున్న 29 శాతం రిజర్వేషన్ల స్థానంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేశారు.విద్యా ఉద్యోగ అవకాశాలు కేవలం ప్రభుత్వ కార్యాలయాలోనే కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో సైతం అమలు చేయాలని,ప్రైవేట్ పాఠశాలల్లో సైతం రిజర్వేషన్లు అమలయ్యేలా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి గాజంగి నందయ్యా, కళ్లెపెల్లి దుర్గయ్య,బండ శంకర్, గాజుల రాజేందర్,బీరం రాజేష్,మన్సుర్ అలీ, నేహాల్, అల్లాల రమేష్ రావు,పుప్పాల అశోక్,నక్క జీవన్, బారీ,గుండా మధు,పూర్ణ చందర్ రెడ్డి, గిరిధర్, రఘువిర్ గౌడ్, తోట నరేష్,గోపు రాజిరెడ్డి,ధ్యావర శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# ఐక్యతకు నిదర్శనం మే డే!!

- దేశ వృద్ధికి శక్తినిచ్చే ఉద్యోగుల అంకితభావం అమోఘం
- కార్మికుల సంక్షేమం, భద్రత, శ్రేయస్సు ఎన్టీపీసీ భాధ్యత
- కార్మికుల అవిశ్రాంత ప్రయత్నాలు దేశ భవిష్యత్తును ప్రకాశవంతం చేయాలి
- ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత






**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 1 (వార్తాప్రభ ప్రతినిధి)**ఐక్యతకు నిదర్శనం మే డే అని ఉద్యోగులకు, కార్మికులకు, వారి కుటుంబాలకు ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఎగరవేశారు ప్రాజెక్టు హెడ్ సమంత. అనంతరం ఆయన మాట్లాడుతూ...... దేశ వృద్ధికి శక్తినిచ్చే ఉద్యోగుల అంకితభావం అమోఘం అని ప్రశంసించారు. కార్మికుల సంక్షేమం, భద్రత, శ్రేయస్సు ఎన్టీపీసీ భాధ్యత అని అన్నారు. కార్మికుల అవిశ్రాంత ప్రయత్నాలు దేశ భవిష్యత్తును ప్రకాశవంతం చేయాలి అని కోరారు. ఈ వేడుకలలో సెంట్రల్ ఎన్.బి.సి. సభ్యులు బాబర్ సలీం పాషా, ఎన్టీపీసీ అధికారులు అలోక్ కుమార్ త్రిపాఠీ, కేసి సింఘా రాయ్, విజయ్ కుమార్ శిక్దర్, అధిక సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 1 (వార్తాప్రభ)** కొత్తగూడెం, భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఆవరణంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో మేడే వేడుకను ఘనంగా నిర్వహించారు అనంతరం ఎర్రజెండా ఎగురవేసి వేశారు ఈసందర్భంగా మన డివిజనల్ ప్రెసిడెంట్ కా.ఖాజాబాబా మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితమే నేటి మన కార్మికుల హక్కులు అని అన్నారు. ఈకార్యక్రమంలో చైర్మన్ కా. గోపాలరావు, కే.వెంకటేశ్వర్లు యూత్ కన్వీనర్ కా. పుల్లయ్య, ఓంకుమార్, శంకర్, పవన్ మరియు అన్ని డిపార్టుమెంటుల కార్మికులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ హైస్కూల్,పదవ తరగతి ఫలితాలలో జిల్లా ఫస్ట్ ర్యాంక్

**పాఠశాల కరస్పాండెంట్ హనుమండ్ల దేవేందర్ రెడ్డి**




**తొర్రూర్ మే 1 (వార్తా ప్రభ)** తొర్రూర్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతలో ప్రభంజనం, సృష్టించారు మహబూబాద్ జిల్లాలోనే మాంకాలి నవతేజస్విని,600 మార్కులకు గాను 588 మార్కులను సంపాదించి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి తెలియజేశారు. గురువారఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలియజేశారు.మా పాఠశాలలో నూటికి నూరు శాతం మంది విద్యార్థులు అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారన్నారు లిటిల్ ఫ్లవర్ విద్యార్థిలు జిల్లా మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించడంతో విద్యార్థులను,అధ్యాపక బృందాన్ని అభినందించారు వచ్చే విద్యా సంవత్సరంలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఉత్తీర్ణతలో రాష్ట్రస్థాయిలో ముందుంటుందని ఆశ బావం వ్యక్తం చేశారు.

# ఎడిటోరియల్

## అమరావతికి జగన్! వెళ్లాలా? వద్దా?

రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ వేడుకకు ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తోంది. ప్రధాని మోదీ హాజరవుతున్న కార్యక్రమానికి రాష్ట్రంలోని ప్రముఖులు అందరికీ ఆహ్వానాలు పంపింది. ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని చెబుతున్న ప్రభుత్వం.. ప్రజాప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తోంది. ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి కూడా ఆహ్వానపత్రిక అందింది. అయితే ప్రభుత్వ ఆహ్వానంపై వైసీపీ ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. మరోవైపు రాజధాని పనుల పునఃప్రారంభానికి జగన్ హాజరుకావాలా? వద్దా? అనే విషయమై వైసీపీలో తీవ్ర చర్చ జరుగుతోంది.రాష్ట్ర ప్రజలు అంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రాజధాని పనులు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. అయితే ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ హాజరుపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. ప్రభుత్వం ఆయనను అధికారికంగా ఆహ్వానించింది. గతంలో మూడు రాజధానుల నినాదం తీసుకున్న జగన్... ఇప్పుడు వైఖరి మార్చుకుని ప్రభుత్వ ఆహ్వానం మేరకు పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి వెళతారా? లేదా? అనేది చర్చకు దారితీస్తోంది.కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతికి మాత్రమే కట్టుబడి పనిచేస్తోంది. భవిష్యత్తులో ఎవరు వచ్చినా రాజధాని మార్చలేని విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకుంటోంది. గతంలో ఉమ్మడి రాజధానిగా హైదరాబాదు ఉండటం వల్ల రాజధానిగా అమరావతిని అప్పట్లో కేంద్ర ప్రభుత్వం గుర్తించలేదని చెబుతున్నారు. ఇప్పుడు ఉమ్మడి రాజధాని కాలపరిమితి తీరిపోవడం వల్ల అమరావతి రాజధానిగా ప్రకటిస్తూ పార్లమెంటులో చట్టం చేయడంతోపాటు గెజిట్ విడుదల చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం కూడా అమరావతికి అనుకూలంగానే వ్యవహరిస్తోంది. శుక్రవారం దాదాపు రూ.57 వేల కోట్ల విలువైన కేంద్ర ప్రభుత్వ పనులను కూడా అమరావతి కేంద్రంగానే ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు.ఈ పరిస్థితుల్లో ఇంకా పాత నినాదంతోనే ముందుకెళితే ఏం అవుతుంది? వైఖరి మార్చుకున్నామని అమరావతికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే రాజకీయంగా జరిగే లాభనష్టాలేంటి? అన్న విషయమై వైసీపీలో చర్చ జరుగుతోంది. అందుకే ప్రభుత్వ ఆహ్వానంపై అనుకూలంగా కానీ, వ్యతిరేకంగా కానీ వైసీపీలో ఏ ఒక్కరూ మాట్లాడలేదని అంటున్నారు. మరోవైపు రాజధాని పనుల టెండర్లు, అదనపు భూసమీకరణ వంటివాటిని నిశితంగా గమనిస్తున్న వైసీపీ.. ఆయా అంశాల్లో ఏమైనా తప్పు దొర్లితే అవకాశంగా మల్చుకోవాలని ఎదురుచూస్తోంది.దీంతో అమరావతి పనుల పునఃప్రారంభానికి మాజీ సీఎం జగన్ హాజరుపై అస్పష్టత కొనసాగుతోంది. తాను వెళ్లకుండా పార్టీ తరపున ప్రతినిధులను పంపితే సరిపోతుందా? అన్నది వైసీపీలో చర్చిస్తున్నారు. పార్టీ తరపున ఎవరు వెళ్లినా అమరావతికి మద్దతు తెలిపినట్లై అవుతుందని అంటున్నారు. అలా అయితే దాన్ని సమర్థించుకోవడంపైనా చర్చిస్తున్నారు. మొత్తానికి అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమం వైసీపీని గందరగోళ పరిస్థితిలోకి నెట్టేసిందని అంటున్నారు.

## అన్న క్యాంటీన్లో ప్రజల్లోకి ఎటువంటి ఇబ్బంది పడకుండా చూసుకోండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అన్న క్యాంటీన్ లోకి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అన్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం రాత్రి పటమట రైతు బజార్ వద్ద గల అన్న క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అక్కడున్న ప్రజలతో స్వయంగా తానే మాట్లాడి ఆహార నాణ్యత, అన్న క్యాంటీన్లో ఉన్న వసతుల పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. వేసవికాలం మొదలవడంతో మధ్యాహ్నం అన్నా క్యాంటీన్లో భోజనం చేసే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు షెడ్డును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్న కాంటీన్ లో ఆహారం సేవించే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఆహార నాణ్యత, ఇచ్చే టోకెన్లు, వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

## ఇష్టమైన దైవము



వెలుగులీను దీపము
జీవితాన దైవము
మరవరాదు ఎప్పుడు
వారు గుండె చప్పుడు
ఉంచాలి నమ్మకం
కారాదు నాటకం
దేవునితో ఆటలు
మసిబారును బ్రతుకులు
దైవాన్ని నమ్మితే
కాపాడు రెప్పలా
ప్రణమిల్లి కొలిస్తే
చూసుకొనును అమ్మలా
నేకొలిచే దైవము
నాకెంతో ఇష్టము
కల్మషం లేని వాడు
నా బ్రతుకులో రేడు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580

# కార్మిక చట్టాల రద్దుకు నేటి ప్రభుత్వాల కుట్ర

### మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ పతాక ఆవిష్కరణ

**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను నేటి ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ( ఏఐటియుసి ) నగర ప్రధాన కార్యదర్శి ఎం.సాంబశివరావుఅన్నారు. గురువా రం 139 వ మే డే సందర్భముగా మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉన్న ఏఐటీయూసీ అరుణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం వెంటనే కనీస వేతనం రూ. 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రములో కూటమి ప్రభుత్వం వచ్చిన పారిశుద్ధ కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం గా ఉందన్నారు. తదుపరి విజయవాడ మున్సిపల్ వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దే రాజా మాట్లాడుతూ 2024 మార్చి నుంచి ఆప్కాస్ లో పేర్ల నమోదు ప్రక్రియ నిలిచిపోవడంతో ఉన్న కార్మికులపై పని భారం పడుతుందన్నారు. పదవి విరమణ చేసిన కార్మికులు, మరణించిన వారి స్థానంలో కొత్తవారిని తీసుకోకపోవడంతో ఉన్న వారిపై పని ఒత్తిడి పెరుగుతుందన్నారు.




ఈ కార్యక్రమంలో వర్కర్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, గౌరవ అధ్యక్షులు జక్కి జేమ్స్ తదితర పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జనగణనలో కులగణన నిర్ణయం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదం చేస్తుంది

**విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో కేంద్రప్రభుత్వం తీసుకున్న జనగణనలో కులగణన కార్యక్రమం బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల అభ్యున్నతి దోహదం చేస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. వచ్చే జన గణనలో కుల గణన అంశాన్ని చేర్చాలని కేంద్ర మంత్రివర్గం ఆమోదించడం పట్ల హర్షం ప్రకటించారు. ఈ మేరకు ఎంపి కేశినేని శివనాథ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు."కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవటం శుభపరిణామం కులగణన అంశాన్ని కేంద్ర మంత్రి వర్గం ఆమోదించడంతో ఎన్డీయే ప్రభుత్వానికి కులగణన పై వున్న చిత్తశుద్ధి రుజువైందని పేర్కొన్నారు. కులగణనను కొన్ని పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకున్నాయని, ఎన్డీఏ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆచరణలో చూపింది. కులగణన చేపట్టడం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా, ప్రభుత్వ పథకాల ద్వారా మరింత లబ్ధి చేకూరడానికి వీలుంది. ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం ఒక గొప్ప మార్పులకు సంకేతంగా మారుతుందని, సామాజిక అసమానతలను చెరిపివేస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్టానికి గర్వ కారణంగా నిలిచే అమరావతి రాజధానికి శంకుస్థాపనకు వస్తున్న ప్రధాని మోదీ కి ఘన స్వాగతం పలుకుదాం

- రాజకీయ పార్టీల ప్రత్యర్థులకు గుణపాఠం లా సభను జయప్రదం చేద్దాం
- తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ పిలుపు



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణం నిలిచే అమరావతి రాజధానికి శంకుస్థాపన కు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలుకుదామని అలాగే రాజకీయ పార్టీల ప్రత్యర్థులకు గుణపాఠం లా సభను జయప్రదం చేద్దామని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ పిలుపునిచ్చారు. నేడు అనగా 2 మే 2025 తేదీన మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజారాజధాని పునఃప్రారంభ పనులకు శంకుస్థాపనకు విచ్చేసి అమరావతి ప్రత్యేక పైలాన్ ను ఆవిష్కరిస్తారని అన్నారు. ఈ అత్యంత ప్రాముఖ్యత గల కార్యక్రమం అమరావతి నందు ఆంధ్రప్రదేశ్ సచివాలయం సమీపంలో జరుగుతుంది. రాష్ట్ర ప్రజలు, రైతులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, యువత, శ్రామికులు ఈ వేడుకలో పాల్గొనాలని ఎమ్ ఎస్ బేగ్ గురువారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.రాష్ట్రంలో రూ.49,040 కోట్ల పనులకు నేడు అమరావతిలో శంకుస్థాపన చేస్తూ, రాష్ట్రంలో చేపట్టిన మరో రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు రాజధాని నుంచే వర్చువల్ గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్న ఈ మహోన్నతమైన కార్యక్రమం రాష్ట్ర అభివృద్ధికి కొత్త మార్గాలు సృష్టించేందుకు సహాయపడుతుందని, అమరావతి అభివృద్ధిని ఊపందించేందుకు, పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించేందుకు, తాజా ఆవిష్కరణలకు అవకాశాలను అందించేందుకు ఇది ముఖ్యమైన వేదిక అని అన్నారు.ప్రధాని మోదీ ఈ సందర్శన ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక, వ్యవసాయ, సాంకేతిక రంగాల్లో ఒక దశాబ్దపు ప్రగతిని ఊహించని స్థాయికి తీసుకెళ్లేలా ఉంటుంది పేర్కొన్నారు.రాష్ట్రాభివృద్ధిలో అమరావతి భవిష్యత్తుకు మార్గదర్శకం అనే విధంగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అన్నారు.మీరందరు కూడా ఈ చారిత్రాత్మకమైన కార్యక్రమానికి సాక్ష్యం కావాలని కోరుకుంటున్నామని అన్నారు.రాజధాని నిర్మాణం, వ్యాపార వృద్ధి, పారిశ్రామిక విస్తరణలో భాగస్వామ్యం అవ్వాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ పిలుపునిచ్చారు.

# మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం

- అమరావతి నిర్మాణంతో కార్మికులకు మెండుగా ఉపాధి అవకాశాలు- మంత్రి ఎస్.సవిత
- ఇబ్రహీంపట్నంలో కార్మికుల ర్యాలీలో పాల్గొన్న మంత్రి సవిత,ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



**ఇబ్రహీంపట్నం,మేం 01(వార్తా ప్రభ ప్రతినిధి):**ఏ రంగం అభివృద్ధి చెందినా దాని వెనుక ఎంతోమంది కష్టజీవుల శ్రమ దాగి ఉంటుందని, కార్మికులకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాలని, మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.శ్రమ జీవుల కష్టాన్ని గుర్తించే లక్ష్యంతో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను ఇబ్రహీంపట్నంలో టీఎన్టియుసి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి శ్రీ అక్కల రామ్మోహనరావు




(గాంధీ)పాల్గొన్నారు.ఇబ్రహీంపట్నంలోని టీఎన్టియుసి కార్యాలయం నుండి వి టి పి ఎస్ మెయిన్ గేట్ వరకు వరకు కార్మిక సోదరులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్మిక జెండాను ఆవిష్కరించి కార్మిక సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు మంత్రి మరియు ఎమ్మెల్యే.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ చికాగోలో వున్న కొంతమంది రక్త తర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారన్నారు. రోజుకు ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించారన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.అమరావతి రాజధాని నిర్మాణంతో మన ప్రాంతంలో కార్మికులకు ఎన్నో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. రేపు జరగబోయే అమరావతి పనుల పునఃప్రారంభానికి కార్మిక లోకం అంతా తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు. పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ.....



**పెనుగంచిప్రోలు, మే 1( వార్త ప్రభ )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబంలో పెద్దదిక్కుగా ఉండి పెన్షన్ తీసుకుంటూ చనిపోయినటువంటి వారి భార్యలకు భరోసా కల్పిస్తున్నారు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో స్పౌజ్ పెన్షన్ ద్వారా పెన్షన్ పొందినటువంటి లబ్ధిదారులు ముండ్లపాటి కాంతమ్మ భర్త పాలీ, సిద్ధం శెట్టి రాజేశ్వరి భర్త రామారావు, నెట్టెం సామ్రాజ్యం భర్త ఎలమందయ్య, త్యాగరాజు పల్లి సామ్రాజ్యం భర్త వెంకట్రావు లబ్ధిదారులకు పెన్షన్ అందివ్వడం జరిగినది.

## పెన్షన్ దారులకు పెన్షన్ అందించిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం మొఘల్ రాజ్ పురం, ఎర్ర మీడా పరిసర ప్రాంతాలని పర్యటించి పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు ఆ ప్రాంతాల్లో గల పెన్షన్ దారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ ఆర్ ఎస్ ) ద్వారా చెక్ చేసి, వారికి పెన్షన్ డబ్బులు అందించారు. వారితో మాట్లాడి వాళ్లకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రతినెల పెన్షన్ వస్తుందా లేదా, ఇంటికి వచ్చి ఇస్తున్నారా లేదా, ఎంత డబ్బులు ఇస్తున్నారు లాంటి ప్రశ్నలు వాళ్ళని అడిగి, ప్రతినెలా ఇస్తున్న పెన్షన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉదయం ఆరింటికల్లా పెన్షన్ పంపిణీ మొదలుపెట్టాలని, పెన్షన్ పంపిణీలో ఎటువంటి అలసత్వం వహించరాదని, పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి కచ్చితంగా పెన్షన్ అందించాలని అన్నారు. సాయంత్రం 4 గంటల వరకు నగరపాలక సంస్థ పరిధిలోగల సర్కిల్ 1 పరిధిలో 20,281 పెన్షన్ లకు 18,988, సర్కిల్ 2 పరిధిలో ఉన్న 25,599 గాను 23,790, సర్కిల్ 3 పరిధిలో ఉన్న 20,314 గాను 18,738 పెన్షన్లు పంపిణీ చేశారని, మిగిలినవి కూడా సత్వరమే పూర్తి చేసి పింఛన్ లబ్ధిదారులకు సత్వరమే అందిస్తారని తెలిపారు. ఈ పర్యటనలో కమిషనర్ తో పాటు ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**ఇబ్రహీంపట్నం, మే 01(వార్తా ప్రభ ప్రతినిధి)**లారీ డ్రైవర్ బల్లా హరీష్ కుటుంబానికి సత్యదేవ ట్రాన్స్పోర్ట్ యజమాని మాగంటి పూర్ణ 60 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మండల పరిధిలోని మూలపాడు గ్రామానికి చెందిన హరీష్ సత్యదేవ ట్రాన్స్పోర్ట్ లో లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.లారీ డ్రైవర్ బల్లా హరీష్ ఆకస్మిక మృతి చెందడంతో ఆ కుటుంబానికి మానవతా దృక్పథంతో గురువారం 60 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి కష్టాల్లో ఉన్న కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ట్రాన్స్పోర్ట్ యజమానికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## లుంబిని విద్యార్థులను సన్మానించిన ముఖ్యమంత్రి

### డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన లుంబిని విద్యాలయం





**చేజర్ల మే 01 (వార్తాప్రభ)** పదవ తరగతిలో 2024-25 సంవత్సర పలితాలలో చేజర్ల మండల కేంద్రంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాల అయిన లుంబిని విద్యాల యం విద్యార్థులు పదవ తరగతిలో విజయదుంది మ్రోగించిన సంగతి తెలిసినదే అయితే ఆత్మకూరు డివిజన్ స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన మొదటి ఐదు మంది విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు పేటలో భాగంగా గురువారం ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆత్మకూరు లో పదవ తరగతి ఫలితాల్లో మొదటి ఐదు మందిని సన్మానించడం జరిగినది.ఈ ఐదు మందిలో నలుగురు విద్యార్థులు షేక్.అఫ్రిన్ తాజ్ 596 మార్కులు ఉడతా అనూష 594 మెంటా లహరి 594 వి.వి.సాయి చరణ్ 593 మార్కులు చేజర్లలోని లుంబిని విద్యాలయంకు చెందిన వారు కావటం విశేషం.ఈ సందర్భంగా లుంబిని యాజమాన్యం మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు.ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో మొదటి స్థానం నెల్లూరు జిల్లాలో మూడవ స్థానం మా పాఠశాలకు రావడం మాకు చాలా ఆనందమని తెలిపారు.అలాగే భవిష్యత్తులో మరిన్ని ర్యాంకులు సాధించి విద్యార్థుల భవిష్యత్తుకు మంచి బాటలు వేస్తామని తెలిపారు.

## సీతారామచంద్రస్వామి ఆలయ ఈవో ఛాంబర్ ముందు మహిళ నిరసన

**భద్రాచలం, మే 01 (వార్తాప్రభ)** : శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ఈవో ఛాంబర్ ఎదుట మహిళా ఉద్యోగిని బైఠాయించి నిరసనకు దిగింది. తనని ఉద్యోగంలోకి తీసుకోకుండా మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న ఈవో అంటూ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. కొంతకాలం క్రితం జరిగిన పొరపాటు వలన తాత్కాలికంగా తొలగించారుద. రెండు సంవత్సరాలు కావస్తున్న విధుల్లోకి తీసుకోకపోవడంతో నిరసనకు దిగినట్లు సమాచారం.

# అమరావతి స్పోర్ట్స్ సిటీలో చెస్ అకాడమీ పెట్టేందుకు కృషి చేస్తాను

**విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సిడ్నీ ఇంటర్నేషనల్ చెస్ ఛాలెంజెస్ టోర్నమెంట్ లో విజయం సాధించిన పొట్లూరి సుప్రీత**

**పొట్లూరి సుప్రీత ను సన్మానించిన ఎంపి కేశినేని శివనాథ్**





**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అమరావతి రాజధాని ప్రాంతంలో నిర్మించబోయే అమరాతి స్పోర్ట్స్ సిటీ లో చెస్ అకాడమీ స్థాపించేందుకు కృషి చేస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఆస్ట్రేలియాలో ఏప్రియల్ 23 వ తేదీ నుంచి 27 వరకు నిర్వహించిన సిడ్నీ ఇంటర్నేషనల్ చెస్ ఛాలెంజెస్ టోర్నమెంట్ లో విజయం సాధించిన ఉమెన్ ఫైడ్ మాస్టర్ (డబ్ల్యూ ఎఫ్ ఎమ్) పొట్లూరి సుప్రీత కు ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలపటంతో పాటు శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీ చెస్ కోచ్ వి.ఆర్.బొబ్బ ఆధ్వర్యంలో పొట్లూరి సుప్రీత గురువారం మర్యాదపూర్వకంగా ఎంపి కేశినేని శివనాథ్ ను కలిశారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ అతి త్వరలోనే చెస్ క్రీడాకారులతో మాట్లాడి వారికి కావాల్సిన వనరులు సమకూర్చి వారు గ్రాండ్ మాస్టర్ అయ్యేందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిజేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రీడలంటే బాగా ఇష్టమని , అందుకే రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు. అమరావతి స్పోర్ట్స్ సిటీతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ రాజధాని ప్రాంతంలో ఏర్పాటు కానుందన్నారు. అలాగే కుటుంబ పరిస్థితుల కారణంగా చెస్ కి ఆరేళ్ళు గ్యాప్ ఇచ్చిన తర్వాత కూడా సుప్రీత తన విజయపరంపరను కొనసాగించటం చాలా గొప్ప విషయమంటూ ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం కోచ్ వి.ఆర్.బొబ్బ మాట్లాడుతూ ముస్తాబాద స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషనల్ అకాడమీకి చెందిన పొట్లూరి సుప్రీత సిడ్నీ లో జరిగిన సిడ్నీ చాలెంజస్ చెస్ టోర్నమెంట్ లో మొత్తంగా తొమ్మిది ఆటల్లో ఏడు గెలిచి, ఒకటి డ్రా చేసి విజేత గా నిలిచి బంగారు పతకం సాధించటంతో పాటు వెయ్యి డాలర్లు సాధించుకుందన్నారు. అలాగే చెస్ క్రీడలో అత్యంత ముఖ్యమైన ఫిడే రేటింగ్స్ 49.80 కైవసం చేసుకుని, తను ప్రస్తుతం 1949 పాయింట్స్ కి చేరుకున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లో 2002 లో చంద్రబాబు నాయుడు వరల్డ్ ఛాంపియన్స్ షిప్ నిర్వహించటానికి పూర్తి సహాయ సహకారాలు అందజేశారని గుర్తు చేశారు. ఆ పాలసీ విధానం వల్ల రాష్ట్రం నుంచి కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, పెంట్యాల హరికృష్ణ, ముసునూరు లలితబాబు నలుగురు గ్రాండ్ మాస్టర్స్ తయారు అయ్యారన్నారు. అలాగే ఎన్టీఆర్, కృష్ణాజిల్లా చెస్ అండర్ 11 బాయ్స్ , చెస్ అండర్ 13 బాయ్స్ విజేతలైన ఉప్పలపాటి హర్షిత సాయి , కె.శౌర్య లకు అభినందనలు తెలిపి ఎంపి కేశినేని శివనాథ్ బహుమతులు అందజేశారు. అలాగే చిన్నారులు హీరశేషసాయి కొమ్మినేని, ఈషా శేషసాయి కొమ్మినేని నగదు బహుమతి అందజేయటం జరిగింది. చెస్ లో బాగా రాణిస్తూ పదవ తరగతిలో 566 మార్కులు భానుశ్రీ చెన్నూరి కి రూ.5660 నగదు బహుమతిని ఎంపి కేశినేని శివనాథ్ అందజేశారు. చెస్ లో శిక్షణ తీసుకుంటున్న చిన్నారులు చెస్ తో పాటు చదువుల్లో కూడా రాణించాలని ఎంపి కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు.

## కార్మిక సోదరులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు

**వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త మల్లాది విష్ణు**



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్మికుల పోరాట స్ఫూర్తి, చైతన్యానికి ప్రతీక మేడే సందర్భంగా కార్మిక సోదరులకు వైసీపీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల శ్రమ దేశ సంపద సృష్టికి మూలమని.. జాతి నిర్మాణంలో కార్మికుల చెమట, రక్తం ఉన్నాయన్నారు. మన సమాజ గతిని.. పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గమే అని చెప్పారు. కార్మికుల ప్రయోజనాల పరిరక్షణలో, కార్మిక సోదరుల సంక్షేమం కోసం పథకాలు రచించటంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలన దేశంలోనే సువర్ణ అధ్యాయమని మల్లాది విష్ణు అన్నారు. ఆ మహానేత స్ఫూర్తితో కార్మికుల పక్షపాతిగా.. వారి హక్కుల పరిరక్షణకు, కార్మికుల కుటుంబాలు మరింత సంతోషంగా ఉండేందుకు గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలా పాటుపడిందన్నారు. కార్మికులకు మేలు చేకూర్చే ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఒక్క సెంట్రల్ నియోజకవర్గంలోనే వాహనమిత్ర ద్వారా 2,265 మందికి ఐదేళ్లలో దాదాపు రూ. 10 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించినట్లు వెల్లడించారు. జగనన్న చేదోడు పథకం ద్వారా దర్జీలను ఆర్థికంగా ఆదుకున్నారని.. సెంట్రల్ నియోజకవర్గంలో 1,692 మంది టైలర్స్ సోదరసోదరీమణులకు చేదోడు పథకం ద్వారా ఏటా రూ. 10 వేలు అందించడం జరిగిందన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినట్లు వివరించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికుల సంక్షేమం కోసం ప్రకటించిన ఏ ఒక్క హామీ అమలుచేయకపోగా.. గత వైసీపీ ప్రభుత్వ పథకాలను సైతం తొలగించారని విమర్శించారు. వైఎస్సార్ బీమా పథకానికి చంద్రన్న బీమా అని పేరు మార్చటమే తప్ప ఇప్పటివరకు ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు. ఈ ప్రభుత్వంలో కార్మికులకు నాలుగు వేళ్ళు నోట్లోకి వెళ్ళటం కూడా కష్టమైపోయిందని.. కనుక ఎన్నికల హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మిక సోదరులకు మరోసారి ఆయన మేడే శుభాకాంక్షలు తెలియజేశారు..

# కార్మికుల సమస్యలపై మేడే స్ఫూర్తి తో ఉద్యమిద్దాం



**ఇబ్రహీంపట్నం,మే 01(వార్తా ప్రభ ప్రతినిధి):** మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని,8 గంటల పని విధానం కై - కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దుకై అందరూ పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ డివి కృష్ణ. కొండపల్లి ఇండస్ట్రీయల్ ఏరియాలో ఘనంగా సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ డివి కృష్ణ మాట్లాడుతూ 8 గంటల పని విధానం పోరాడి సాధించారని మళ్ళీ 12 గంటలు పని విధానం తీసుకొస్తే కార్మికోద్యము తీవ్రతరం చేస్తామని , మరోవైపు కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ కార్పొరేట్ యాజమాన్యాలకి అనుకూలంగా మోడీ ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గమని లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని కొండపల్లి హెచ్ పి గ్యాస్ ప్లాంట్ వద్ద జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మే డే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక చరిత్రలో 1886 చికాగోలోని కార్మిక తిరుగుబాటు ఉద్యమం కార్మిక ఉద్యమాన్ని మలుపుతిప్పిందని 12 గంటల పని విధానాన్ని కీ వ్యతిరేకంగా అమెరికా చికాగో నగరంలో పోరాడి 8 గంటల పని దినాలు సాధించుకున్న ఘన చరిత్ర ఉందన్నారు మోడీ ప్రభుత్వం చరిత్ర తెలుసుకోకుండా కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ వారంలో ఐదు రోజులు ఏడు గంటలు చొప్పున పని చేయాలని తీర్మానించిందని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యాల లాభాల కోసం దీనిని అమలు చేయడం విఫలమయ్యారన్నారని దుయ్యబట్టారు. లేబర్ కోట్లు అమల్లోకి రాకుండానే పిఎఫ్ ఈఎస్ఐ బోనస్ జీతం లాంటి చెల్లించకపోయిన యజమానియాలకు శిక్షలు లేవని తనిఖీలు లేవని భద్రత ప్రమాణాలు పాటించను కార్మిక ప్రాణాలు పోతున్న కనీసం కేసులు లేవని యూనియన్ ఫిర్యాదు తో గతంలో లేబర్ ఆఫీసర్ల తనిఖీలు ఉండేవని నేడు యాజమాన్యాలకి అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడంతో యాజమాన్యాల కొమ్ములు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మహేష్, హెచ్పిసిఎల్ గ్యాస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ బాబు నాయక్, హెచ్పిసిఎల్ ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు గోపికృష్ణ సూరిబాబు హరి ప్రసాద్ , హెచ్పిసిఎల్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ రాంబాబు రెడ్డి , సెక్రెటరీ వెంకటేశ్వరరావు , ఐఓసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ దావీదు, సెక్రటరీ వెంకట్రావు , తదితరులు పాల్గొన్నారు

# నందం వసంతకు ఘన నివాళులు







**మచిలీపట్నం మే 1 (వార్తాప్రభ)**ప్రముఖ కథ, నవల రచయిత, విలేకరి నందం రామారావు మొదటి కుమార్తె , ప్రముఖ దూరదర్శన్ కెమెరామాన్ నందన్ శ్రీనివాస్ సోదరి నందం వసంత ఐదవ వర్ధంతిని మచిలీపట్నం, పెడన లోని హృదయాలయ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో, అమ్మ ఫౌండేషన్ వృద్ధాశ్రమంలో పెద్ద ఎత్తున అన్న సమారాధన నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. నందం వసంత పెడన జిల్లా పరిషత్ పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తూ ఉండగా 2021 వ సంవత్సరం కోవిడ్ బారిన పడి చికిత్స పొందుతూ ఉండగా మే 1 వ తేదీన స్వర్గస్తులైనారు. అప్పటినుండి ప్రతి సంవత్సరం నందం వసంత వర్ధంతిని పురస్కరించుకొని పేదలకు, వికలాంగులకు, వృద్ధులకు మానసిక రోగులకు అన్న సామరాధన చేస్తున్నారు.ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గురువారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, 99 రిపోర్టర్ కంచర్ల కృష్ణ ప్రసాద్ ,ఎన్టీవీ రిపోర్టర్ గణేష్, ఐ న్యూస్ రిపోర్టర్ షరీఫ్ సాక్షి రిపోర్టర్ శేషుబాబు వార్త ప్రభ రిపోర్టర్ రామకృష్ణ, కృష్ణ జ్యోతి రిపోర్టర్ ఫణి కిరణ్ , అనంతపూర్ టెన్ రిపోర్టర్ సుబ్రమణ్యం ఫస్ట్మీడియా సోదరులు పాల్గొన్నారు. పాఠశాలకు వేసవి సెలవు అనంతరం బడులు తిరిగి ప్రారంభించిన రోజు పదో తరగతి ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన వారికి నందం వసంత పేరు మీదగా బహుమతులు ప్రధానం చేయబడునని సోదరుడు నందం శ్రీనివాస్ తెలిపారు.

## ప్రజాసంఘాలు-సిపిఎం ఆధ్వర్యంలో మే డే వేడుకలు



**ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెంమే 1 (వార్తాప్రభ)** రెడ్డిగూడెం మండలంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. సిపిఎం పార్టీ మండల కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, మెయిన్ సెంటర్ లో ఆ పార్టీ శాఖా కార్యదర్శి అప్పిరెడ్డి, సిఐటియు జెండాను మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వరరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యం మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు మరో సారి పోరాటాలు చేయవలసి అగత్యం ఏర్పడిందని అన్నారు. కార్పోరేట్ శక్తులు నుంచి కార్మికుల హక్కులను కాపాడుకుందామనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, బి మోహన రెడ్డి, ఆశావర్కర్లు మల్లవల్లి తిరుపతమ్మ, బి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎరుపెక్కిన ఏదులాపురం...

**వరంగల్, మే 1, (వార్తాప్రభ) :** వరంగల్ క్రాస్ రోడ్ డివిఆర్ సర్కిల్లో సిపిఐ జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు.

# తాగే నీళ్లలో మళ్లీ విషం

- 104 గ్రామాల్లో మంచినీటి కష్టాలు
- మండు వేసవిలో గొంతు ఎండుతున్న గ్రామాలు
- తాగు నీటి పంప్ హౌస్ లోకి బూడిద నీరు మళీంపు

**ఇబ్రహీంపట్నం, మే 01 (వార్తా ప్రభ ప్రతినిధి):**దేశంలోనే అత్యధిక ఉత్పత్తి,పర్యావరణ వారోత్సవాలు,ఉద్యోగుల సంబరాలు.,ఇవన్నీ వీటీపీఎస్ బాధిత గ్రామాల ప్రజల ప్రాణాలతో చలగాటమాడి భవిష్యత్తులో వారి శవాలపై పునాదులు వేసే విధంగా వీటిపిఎస్ అధికారులు వికృత క్రీడలు చేస్తున్నారు.. ఏదైనా ఒకసారి జరిగితే పొరపాటు.. మరోసారి జరిగితే తప్పు.. పదేపదే జరిగితే అది ఉద్దేశపూర్వకమే వీటిపిఎస్ తీరు కూడా ఇలాగే ఉంది. 104 గ్రామల ప్రజలకు తాగునీటి సరఫరా చేసే పంప్ హౌస్ లోకి బూడిద నీరు చేరటం ఎంత దౌర్భాగ్యం... ఇది ఒకసారి కాదు పదేపదే ఇదే జరుగుతుంది. ప్రజల ప్రాణాలకు లెక్కలేదు.... చేసే పోరాటాలకు విలువ అసలు లేదు... ఎవరు ఎటు పోతే మాకేంటి మేము బాగుంటే చాలని అధికారులు ఏసీ రూముల్లో విలాస జీవితం గడుపుతున్నారు... వారికి లక్షల జీతాలు చెల్లించే ప్రజలు మాత్రం బూడిద నీళ్లు తాగి కాలుష్యం పిలుస్తూ కాటికి దగ్గరవుతున్నారు. ఇక స్థానిక అధికార పార్టీ ప్రజాప్రతినిధులలు, నాయకుల సంగతి సరే సరి బూడిదల వాటాల పోరాటాలు చేస్తూ ప్రజల ప్రాణాలు గాలికి వదిలేశారు.... ఆశించడం శూన్యం ప్రజాస్వామ్యానికి మచ్చ తేస్తున్న ఇలాంటి సంఘటనలు పునరావృతం.



## క్యాపిటల్ సినిమాస్ లో విక్టరీ క్లాస్ స్క్రీన్ ప్రారంభం.

**నేటి నుండి హిట్ సినిమా తో బుకింగ్**





**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలోని ట్రెండ్ సెట్ మాల్ నందు గల క్యాపిటల్ సినిమాస్ లో 8వ స్క్రీన్ విక్టరీ క్లాస్ ను బుధవారం సాయంత్రం శాసన సభ్యులు గద్దె రామ మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలో వినోదం కోసం క్యాపిటల్ సినిమాస్ మంచి స్క్రీన్స్ తో సినీ వినోదాన్ని అందిస్తుందని అన్నారు. సినిమా చూసేందుకు చక్కటి సౌకర్యాలతో పాటు లగ్జరీ గా ఉండేందుకు స్క్రీన్ 8 ను విక్టరీ క్లాస్ పేరుతో ప్రారంభించడం అభినందనీయని అన్నారు. అలంకార థియేటర్ అధినేత అలంకార ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా థియేటర్ లో అన్ని సీట్లు రిక్లైనర్ గా ఏర్పాటు చేసింది విజయవాడలోని క్యాపిటల్ సినిమాస్ ఒక్కటే నాని అన్నారు. విక్టరీ క్లాస్ నందు 98 రిక్లైనర్ సీట్లు ఉన్నాయని , అతి పెద్ద స్క్రీన్తో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. మే 1 వ తేదీ నుండి హిట్ సినిమా తో థియేటర్ ప్రారంభమవుతుందని అన్నారు. విక్టరీ స్క్రీన్ నుండి క్యాపిటల్ సినిమాస్ లోని అన్ని రిక్లైనర్స్ కు కనెక్టివిటీ ఉండే విధంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ మూవీస్ కృష్ణా జిల్లా డిస్ట్రిబ్యూటర్ భగవాన్, క్యాపిటల్ సినిమాస్ జనరల్ మేనేజర్ లోకేష్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ షరాన్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## విజయవాడ పశ్చిమ 47వ డివిజన్లో ఘనంగా మేడే వేడుకలు



**విజయవాడ పశ్చిమ మే 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47 వ, డివిజన్ సీపీఐ శాఖ ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కే టి రొడ్డులో ఆర్ ఐజాక్ యూనిట్ వద్ద నగర సీనియర్ నాయకులుఆర్ యాకూబ్, అల్లీనగర్ యూనిట్ వద్ద షేక్ మహబూబ్,తమ్మిన కనకమ్మ రోడ్డు కొండ భాగమున షేక్ అమీర్, ఆర్ రత్నశేఖర్,పేదం వెంకటేశ్వరరావు, సి హెచ్ దేవదాసు, ఏ వెంక టేశ్వరరావుటీ యలమంద, ఆర్ ప్రభుదాస్, పి సాంబశివరావు,గుజ్జారి యల్లారావు యూనిట్ వద్ద డివిజన్ ఇన్ చార్జిడి.వి.రమణబాబు, ఆర్ వెంగమరాజు లు పార్టీ పతాకాల్ని ఎగురవేశారు. అలాగే యువజన పతాకాల్ని షేక్ జాని బాషా, కోళ్ళమూడిమరియదాస్, ఎస్ మోషాలు అవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో అధివసంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమమంలో డివిజన్ కార్యదరిఆర్ మైఖేల్ , ప్రజానాట్య మండలి నగర అధ్యక్షులు ఎస్ కే నజీర్,ఎమ్ డి ఎక్బాల్, ఎస్ కే బోరే మస్తాన్, ఎస్ కే మీరావలి,ఎస్ కే అల్లాభక్ష్, హస్సేన్, జి మేము, సి హెచ్ నాసర్,ఎలీషా . ఎన్ వెంకటరావు, జి శ్రీను,టి సన్యాసిరావు, బి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట మే 1 (వార్తప్రభ)** పట్టణంలో 13,15వ వార్డులు బంగారుపేటలో అర్హులైనటువంటి వారికి స్థానిక నాయకులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య). ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపేదలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము ఒకేసారి పెంచి అందిస్తున్న ఘనత కూటమీ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. పేదల ముఖంలో నవ్వు చూడాలని వారి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించాలనే ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లను పెంచినట్లు ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్, కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి వెంకట్రావు, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వర రావు, దువ్వల రామకృష్ణ, కాటగాని నరసింహారావు మరియు వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం

**విశాఖపట్నం, మే 1 (వార్తప్రభ)** మే డే స్ఫూర్తితో విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించుకోడాని కి పోరాటాన్ని మరింత ఉధృతం చేద్దామని రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట స్టీల్ సిఐటియు కార్యకర్తలు మేడే కవాతు ను నిర్వహించారు.

## యోగ ఆసియన్ గోల్డ్ మెడల్ లిస్టు ను అభినందించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట మే 1 (వార్తప్రభ )** భారతదేశం తరపున ఢిల్లీలో ఇటీవలే జరిగిన రెండవ ఆసియన్ యోగ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని గోల్డ్ మెడలను పొందిన విజయవాడకు చెందిన బాల శిరీష కి జగ్గయ్యపేట పట్టణంలో లైన్స్ క్లబ్ ఆఫ్ జగ్గయ్యపేట. సమావేశం మందిరం నందు స్థానిక గాయత్రి మహిళ యోగ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని బాల శిరీషను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంస్థ సూర్య యోగ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. కరణం లుగేంద్ర పిళ్ళై , జగ్గయ్యపేట పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ మరియు యోగ సాధకులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మేడే వేడుకలు...





**జవహర్ నగర్, మే, 01:(వార్తా ప్రభ)**స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు యు. కుమారస్వామి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ నగర్,గబ్బిలాల పెట,ఇంద్ర రాజీవ్ నగర్,బి.జి.ఆర్ నగర్ బస్తిలాల్లో ఎస్ బి యన్ కె యస్,ఏ ఆర్ కే ఎస్ ఎస్ జెండాలు ఎగురవేసి తదనంతరం ఐమత్ గూడ డబల్ బెడ్ రూమ్ పేస్ వన్ లో మేడే బహిరంగ సభ నిర్వహించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ లో మేడే వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏ,ఆర్,కే,ఎస్,ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కుమార్,ఎస్ బి ఎన్ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జి.చంద్రమౌళి,ఎస్ బి ఎన్ కె ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.రవి, ఎస్ బి ఎన్ కే ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు యు కుమారస్వామి,ఎస్ బి ఎన్ కే ఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంద్రవెల్లి శ్రీనివాస్ పాల్గొని,వీరు మాట్లాడుతూభారత కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాల నుండి 29 కార్మిక చట్టాలను రద్దు చేశారు.వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ రూపొందించారు.ప్రస్తుత లేబర్ కోడ్స్ లు ఉన్న విధాలు కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయి.ప్రస్తుతం కార్మిక వర్గాని రోజుకు 12:00 గంటల పనిచేసే విధానాలు అమలు జరపాలని చూస్తున్నారు.ఈఎస్ఐ పిఎఫ్ లాంటివి రద్దుచేసి కార్మికుల కడుపు కొట్టే విధానాలు అమలు చేయాలని చూస్తున్నారు.నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం ఎస్ బి ఎన్ కే ఎస్ రాష్ట్ర కమిటీ ఖండిస్తుందన్నారు.ఆ పోరాటాలలో భవన నిర్మాణ రంగ కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.అదేవిధంగాభారత దేశంలో ప్రధానంగా రెండు విధాలుగా శ్రమదోపిడి గురవుతున్న కార్మికులు ఉన్నారు. ఒకటి సంగటిత కార్మికులు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు రెండవది అసంఘటిత కార్మికులు నిత్యం శ్రమదోపిడికి గురవుతున్నారు. అసంఘటిత కార్మికులు భారతదేశంలోని సంఘటిత కార్మికులు భారతదేశ ప్రధాన నగరాలయందు భారీ తరహా మధ్యతరహా చిన్న తరహా పరిశ్రమలయందు లక్షలాది కార్మికులు ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్నారు.కార్మికులు విధులకు వెళ్ళకుంటే యంత్రాలను నిలిచిపోయి ఉత్పత్తి ఆగిపోయినప్పటికీ యంత్రానికి ఇచ్చిన ప్రాముఖ్యత కార్మికునికి ఇవ్వట్లేదు.కార్మికులు పరిశ్రమలలో యంత్రాలలో యంత్రమై కోట్లాది రూపాయల విలువగల ఉత్పత్తి తీస్తుంటే చావకుండా బ్రతక్కుండా ఈనెల ఇచ్చిన జీతం ఖర్చులు వచ్చే నెల జీతం కోసం ఎదురుచూసే విధంగా వేతనాలు ఇస్తున్నారు. విధి నిర్వహణలో కార్మికులు అవయవాలు ప్రాణాలు కోల్పోతే సరైన నష్టపరిహారం కూడా దక్కడం లేదు. దేశవ్యాప్తంగా పరిశ్రమలలో పనిచేసే కార్మికులు దారుణంగా శ్రమదోపిడికి గురి అవుతున్నారు. అసంకటిత కార్మికులు భవన నిర్మాణ రంగ కార్మికులు,తాపీ మేస్త్రిలు,పారగాళ్లు, సెంట్రింగ్ లేబర్,ప్లంబర్,ఎలక్ట్రికల్,హౌస్ వైరింగ్ వర్కర్స్,పెయింటర్స్ మొదలగు వారు ఆటో రిక్షా కార్మికులు,రిక్షా కార్మికులు,మున్సిపల్ శానిటేషన్,రిక్షా కార్మికులు,బీడీ కార్మికులు,ఇంటి పని వారు,హమాలీలు, క్రషర్ లేబర్,మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మొదలగువారు ఉన్నారు,వీరికి భద్రత లేదు.రోజువారీగా పని దొరుకుతుందని నమ్మకము లేదు.వీరికి పని దొరకడమే కష్టం. పనిచేసిన తర్వాత చేతికి కూలీ రావడం అంతకన్నా కష్టం.వీరు చేసిన కష్టానికి కూలి అడిగిన సందర్భాలలో బెదిరింపులకు దాడులకు గురవుతున్నారు. మహిళా కార్మికులైతే రక్షణే లేదు.వీరి విధి నిర్వహణలో అనుకొని ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతే నష్టపరిహారం పొందే అవకాశం తక్కువ,అసంఘటిత కార్మికులు రెండు పూటలు కూడా భోజనం చేయలేక నిరుపేదరికంలో మగ్గుతున్నారు.వీరి కష్టానంత కాంట్రాక్టర్లు దోచుకోగా,వీరు ఆకలి అనారోగ్యాలతో బలవుతున్నారని.వీరి రక్షణ ప్రయోజనాల కోసం ఎన్నో చట్టాలు పథకాలు చేసినప్పటికీ ఆచరణకు నోచుకోక దీనమైన స్థితిలో బతుకులు వెళ్ళదీస్తున్నారని అందుకు మనమంతా ఐక్యతగా ఉండి పోరాడి హక్కులు సాధించుకుందామని అన్నారు.అదేవిధంగా రాజీవ్ గాంధీ నగర్,గబ్బిలాలపేట,ఇంద్ర రాజీవ్ నగర్,బి జి ఆర్ నగర్ కమిటీ సభ్యులు గణపురం కృష్ణ,మేడ సోమయ్య,రాంపురం విజయకుమార్,కుందేలు ప్రభు,షేక్ బాబా,మబ్బు సంజీవులు,శాగ రాజు కుమార్,బంద్రవెల్లి శ్రీనివాస్,బిక్షపతి,మబ్బు అంజయ్య,ఇంద్ర రాజీవ్ నగర్ బస్తి వ్యవస్థాపకులు గున్న సంధ్య,జగన్,రమేష్,నరసింహ,కనకయ్య,లింగారెడ్డి వీరు పాల్గొని పెద్దెత్తున కార్మికులతో ర్యాలీ నిర్వహించి బహిరంగ సభను విజయవంతం చేశారు.

## మాంగళ్య దోషమా.. ఆర్థిక ఇబ్బందులా.. అరటి చెట్టుకి ఇలా పూజించండి.. శుభఫలితాలు మీ సొంతం..



అరటి చెట్టును హిందూ మతంలో పవిత్రమైనదిగా భావిస్తారు. విష్ణువు, లక్ష్మీ దేవి అరటి చెట్టులో నివసిస్తారని నమ్ముతారు. అంతేకాదు దేవ గురువు బృహస్పతికి సంబందించిన చెట్టుగా భావిస్తారు. దీనికి సంబంధించిన అనేక నివారణలు సంపద, శ్రేయస్సు, ఆనందం, శాంతిని తెస్తాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు అరటి చెట్టుకుసంబంధించిన కొన్ని ప్రధాన నివారణల గురించి ఈ రోజు తెలుసుకుందాం.. హిందూ మతంలో చెట్లు, మొక్కలు , ప్రకృతికి చాలా ప్రాముఖ్యత ఇవ్వబడింది. అనేక చెట్లు,మొక్కలను దేవుళ్లగా భావించి పుజిస్తారు. హిందూ మతంలో అరటి చెట్టును బృహస్పతి, అదృష్టం, శ్రేయస్సుకు అధిపతిగా భావిస్తారు. అరటి చెట్టులో శ్రీ మహా విష్ణువు, గురు బృహస్పతి నివసిస్తారని నమ్మకం. గురువారం నాడు అరటి చెట్టును పూజించడం చాలా ముఖ్యం. ఇది గురు బృహస్పతిని సంతోషపరుస్తుందని, కోరికలను నెరవేరుస్తుందని చెబుతారు. అరటి చెట్టుకు సంబంధించి అనేక నమ్మకాలు శతాబ్దాలుగా హిందూ మతంలో ప్రబలంగా ఉన్నాయి. అరటి ఆకులను వివాహాలు, ఆచారాలు, పూజలలో ఉపయోగిస్తారు, గురువారం కూడా అరటి చెట్టును పూజిస్తారు, అటువంటి పరిస్థితిలో, అరటి చెట్టుకు సంబంధించిన అనేక నివారణలు ఉన్నాయి, వీటిని చేయడం ద్వారా మీరు మీ జీవితంలో అదృష్టాన్ని పెంచుకోవచ్చు.ఆర్థిక స్థితిలో మెరుగుదల: ఒక వ్యక్తి ఆర్థిక పరిస్థితి బాగా లేకుంటే.. అతను చాలా సమస్యలను ఎదుర్కొంటున్నట్లయితే, అతను అరటి చెట్టు చుట్టూ 11 సార్లు ప్రదక్షిణ చేయాలి. అలాగే అరటి చెట్టు చెట్టుకి బెల్లం, శనగపప్పు, పసుపు కలిపి ఒక బట్టలో పెట్టి ముడి వేసి అరటి చెట్టుకి కట్టాలి.ప్రధాన ద్వారం పరిష్కారం: ఇంటి ప్రధాన ద్వారం మీద అరటిపండు వేర్లను కట్టడం చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది, అలా చేయడం వల్ల ఇంటి నుండి ప్రతికూలత తొలగిపోతుంది.గరుడ పురాణంలో ప్రతి పాపానికి ఒక శిక్ష.. ఏయే పాపాలకు ఏ శిక్షలంటే మంగళదోష నివారణ: ఎవరికైనా మంగళ దోషం ఉంటే దాన్ని వదిలించుకోవడానికి, అరటి వేర్లను పూజించాలి.వివాహ అడ్డంకి నివారణ: వివాహంలో ఎవరైనా అడ్డంకులు ఎదుర్కొంటున్నట్లయితే, గురువారం నాడు పసుపు రంగు దుస్తులు ధరించి, అరటి చెట్టుని పూజించి, అరటి చెట్టుకు పసుపు దారం కట్టాలి. త్వరలో వివాహం జరిగే అవకాశాలు ఉంటాయి.అరటి చెట్టు పూజ: అరటి చెట్టును పూజించడం వల్ల ప్రత్యేక ఆశీర్వాదాలు లభిస్తాయి. గురువారం నాడు అరటి చెట్టుకు నీరు, పసుపు, పూలు, ధూపం వేసి పూజించడం వల్ల ఆర్థిక సమస్యలు తొలగిపోయి అదృష్టం వస్తుంది.అరటి వేరు నివారణ: అరటి చెట్టు వేర్లను గంగా జలంతో కడిగి పసుపు దారంలో కట్టి, భద్రపరిచే స్థలంలో లేదా డబ్బు ఉంచే ప్రదేశంలో ఉంచడం వల్ల సంపద పెరుగుతుంది.ఇంట్లో అరటి చెట్టు నాటడం: ఇంట్లో అరటి చెట్టు నాటడం వల్ల వాస్తు దోషాలు తొలగిపోయి ఇంట్లో సానుకూల శక్తి నింపుతుంది.గురువారం అరటి చెట్టుకు నీరు నైవేద్యం పెట్టడం: అరటి చెట్టుకు నీళ్లు సమర్పించేటప్పుడు, నీటిలో చిటికెడు పసుపు .. ఒక నాణెం వేయడం వల్ల ఆనందం, శ్రేయస్సు కలుగుతాయి.

## పెనుగంచిప్రోలు లో ఘనంగా "మేడే" వేడుకలు





**పెనుగంచిప్రోలు, మే 1( వార్తప్రభ)** ప్రపంచంలోని కార్మికులందరూ తమ హక్కుల సాధన దినోత్సవం గా మే 1వ తేదీని జరుపుకుంటారని భారత కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకులు వలం కొండ బ్రహ్మం, మండల సీపీఐ కార్యదర్శి కనక పూడి బాబురావు, మాజీ ఎంపిపి పొన్నం నరసింహారావు లు అన్నారు. కార్మికుల పండగ దినం మేడేని పురస్కరించుకొని గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను పెనుగంచిప్రోలు మండలం లో అసంఘటిత రంగంలో పనిచేస్తున్నకార్మికులు ఘనంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వీరు పలుచోట్ల ఎర్ర జండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 1986 ముందు కార్మికులు వెట్టిచాకిరితో మగ్గిపోతూ రోజుకు 18 గంటలు పని చేసే వారని దీనికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్మికుల ప్రదర్శన పై పోలీసులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపారని, ఈ మారణకాండను ప్రపంచమంతా ఖండించిందని తెలిపారు. ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీలు అనేక ఉద్యమాలు నడిపి ఎనిమిది గంటలు మాత్రమే పని చేసే హక్కును కార్మికులు దాదాపు అన్ని దేశాల్లోనూ సాధించుకున్నారని ఈ విజయానికి సూచన గానే కార్మిక సోదరులు "మేడే"ని జరుపుకుంటున్నారని తెలిపారు. భారత దేశంలో కార్మికుల సమస్యలపై కార్మిక సంఘాలు జరిపిన పోరాటాల ఫలితంగానే వెట్టిచాకిరి నిర్మూలన జరిగిందన్నారు. కార్మికులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో కమ్యూనిస్టు పార్టీలు విజయం సాధించారన్నారు ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్రం ప్రభుత్వం గానీ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని దుయ్య బట్టారు.కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్ని ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వ పెద్దల ఆలోచన విధానంలో మార్పు రావడం లేదన్నారు. రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకోవటం సిగ్గుచేటు అన్నారు. కొన్ని సమయాలలో ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో పని గంటలు పెంచాలని సరళీకరణ ప్రైవేటీకరణ ప్రపంచీకరణ నినాదాలతో కార్మిక హక్కులను హరించి పని గంటలు పెంచాలని ప్రయత్నించారని తెలిపారు.సెజ్ ల పేరుతో కార్మిక చట్టాలకు విలువ లేకుండా చేశారని దీనికి నిరసనగా భారత కార్మిక వర్గం తో పాటు కమ్యూనిస్టు పార్టీలు కూడా దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలు చేసి అట్టి ప్రయత్నాలను తిప్పి కొట్టిన చరిత్ర కూడా కమ్యూనిస్టు పార్టీలకు ఉందన్నారు. పెట్టుబడిదారీ విధానం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుందని అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు సైతం కార్మికుల హక్కులపై దాడి చేస్తున్నాయని పరిమిత జీతాలు, పెన్షన్ పై కోత, నిరుద్యోగం పెరుగుదల, కనీస వేతనాలు లేకపోవడం వంటి సమస్యలు వేధిస్తున్నాయని నిత్యం ఏదో ఒకచోట కార్మికుల సమ్మెలు ఆందోళనలు భారీ ప్రదర్శనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ధరల పెరుగుదల వల్ల కార్మిక వర్గం ఎన్నో దారుణ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని నయా ఉదారవాద ఆర్థిక విధానాలు కార్మిక వర్గాన్ని వెంటాడి వేధిస్తున్నాయని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల సాధనకు కమ్యూనిస్టు పార్టీలు ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటాయన్నారు. పెట్టుబడిదారుల పాలకుల కుట్రలను భగ్నం చేస్తూనే ఉంటాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యలను పరిష్కరించాలని, కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన భవన నిర్మాణ బోర్డును పునరుద్ధరించాలని, కార్మికులకు న్యాయంగా రావలసిన అన్ని సదుపాయాలను కల్పించాలని అసంఘటితరంగ కార్మిక కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసారు. ముందుగా పెనుగంచిప్రోలు కర్ల లింగయ్య కళాభవన్, సీపీఐ కార్యాలయం పై చల్లాల శివాజీ అరుణ పతకాన్ని ఎగుర వేశారు.సీపీఐ కార్యాలయం ముందు మండల సీపీఐ కార్యదర్శి కనక పూడి బాబురావు ఎర్ర జెండా ను ఎగుర వేశారు. కామ్రేడ్ బోళ్ల గోపయ్య స్మరక స్తూపంపై, కటారపు కన్నయ్య ఎర్ర జెండా ను ఎగురావేశారు. మండలం లోని ముచ్చింతాల,ఎస్ టీ. కాలనిలో యాటగిరి వెంకటేశ్వర్లు,కామ్రేడ్ నెలూరి శ్రీనివాసరావు స్మరక స్తూపం పై తొంతే బోయిన శ్రీను, కామ్రేడ్ పొన్నం బసవయ్య స్మరక స్తూపం పై సీపీఐ సినియర్ నాయకులు వలం కొండ బ్రహ్మం, వేల్పుల సూరమ్మ స్తూపం పై జక్కులూరి వెంకటేశ్వర్లు,వేల్పుల. కాంతాయ్య లు ఎర్ర జెండా లు ఎగుర వేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు.. అలాగే అనిగండ్ల పాడు గ్రామంలో సీపీఐ కార్యాలయం పై చాగంటి రామకృష్ణ, కామ్రేడ్ వలం కొండ నాగేశ్వరరావు స్మరక స్తూపం పై అనిగండ్ల పాడు గ్రామ సీపీఐ కార్యదర్శి గడ్డం శ్రీనివాసరరావు అరుణ పతకాలను ఎగుర వేశారు.. మండలం లోని ముచ్చిం తాల గ్రామం నుండి పెనుగంచిప్రోలు, అనిగండ్ల పాడు వరకు బైకు ర్యాలీ నిర్వహించి ప్రపంచ కార్మికులారా ఏకం కండి అంటూ నినాదాలు చేస్తూ మేడే వేడుకలు జరిపారు.

**సి.పి.యం. ఆధ్వర్యంలో మేడే వేడుకలు...** పెనుగంచిప్రోలు లోని సీ.పీ.యం. కార్యాలయం పై సి ఐ టీ యూ సి నాయకులు దార నాగేశ్వర రావు, తిరుపతమ్మ ఆలయ సెంటర్ లో తురక కొండలు ఎర్ర జెండా లను, ఎగుర వేసి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించికున్నారు. ఈ కార్యక్రమంలో సీపీ యం మండల అధ్యక్షులు గురవయ్య, సిపి ఎం నాయకులు పెద్ది రాజు, పిడిమర్తి. బాబు. తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే కార్యక్రమం

***సంక్షేమ బోర్డులో వేల కోట్ల రూపాయల నగదును భవన నిర్మాణ కార్మికులకి కేటాయించాలి- సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్***



**జగ్గయ్యపేట పట్టణంలో మే 1 (వార్తప్రభ)** ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఏఐటియుసి నియోజక వర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు మేడే జెండా ఆవిష్కరణ లో అధ్యక్షత వహించడం జరిగింది.మొదట జై సంతోషీ మాత గ్యాస్ కంపెనీ కార్మికులు ఏఐటియుసి ఎర్ర జెండా ను ఎగ్గర వేయడం జరిగింది.పాత వెంకటేశ్వర స్వామి గుడి వద్ద గల ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ ముందు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ యూనియన్ ఎర్ర జెండాను ఎగురవేశారు. అనంతరం జగ్గయ్యపేట పట్టణం ప్రధాన వీధులు వెంట ఏఐటియుసి అనుభందాల కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏఐటియుసి జెండాలను పూనుకొని,డప్పు చప్పుడ్లతో బారీ ఎత్తున ర్యాలీని నిర్వహించి మున్సిపల్ కూడలిలో మున్సిపల్ రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికుల జెండా ను ఆవిష్కరించడం జరిగింది.ఆర్.టి.సి డిపో వద్ద పిల్లలమర్రి భవన్ వద్ద రోడ్డు పై గల డివైడర్ నందు గతంలో జగ్గయ్యపేట నియోజకవర్గ మద్రాసు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పోషించిన మొట్టమొదటి సిపిఐ పార్టీ శాసనసభ్యులైన పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గుర్తుగాను, సీనియర్ సిపిఐ పార్టీ పట్టణ నాయకులు కామ్రేడ్ షేక్ మన్సూర్ గుర్తుగా జెండా ను ఆవిష్కరించడం జరిగింది.అనంతరం ఆర్.టి.సి డిపో సెంటర్లో వద్ద గల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్,కార్పెంటర్ వర్కర్స్ యూనియన్,పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీసు ల ముందు ఏఐటియుసి జెండాను ఆ సంఘాల అధ్యక్షులు ఎగ్గర వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందని,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ను నిర్వీర్యం చేసే కుట్రాలు మంచిది కాదాని ఆయన తెలియజేశారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును తిరిగి ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో మాట్లాడామని ఆయన అన్నారు.త్వరలో మౌలిక సదుపాయాలు కల్పించి టిడ్కో గృహాలను ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,పట్టణ కార్యదర్శి జునెబోయిన శ్రీనివాసరావు, సిపిఐ పార్టీ పట్టణ నాయకులు షేక్ అసదుల్లా, భోగ్యం నాగులు,మెటికల శ్రీనివాసరావు, షేక్ కరీం, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు మాశెట్టి రమేష్,ఏఐవైయఫ్ రాష్ట్ర కార్యదర్శి పరుచూరి రాజేంద్ర, జిల్లా అధ్యక్షులు కరిసే మధు, జిల్లా కార్యదర్శి లంకా గోవిందరాజులు,ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, కార్యదర్శి వేముల శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు కర్ల జోజి, కోశాధికారి వీర్ల శ్రీనివాసరావు,పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గోగుల సీతారాములు, కార్యదర్శి కటికల రవికుమార్, కోశాధికారి అల్లిపురం వీరన్న, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బానాల శ్రీనివాసాచారి, కార్యదర్శి తరుమణి బ్రహ్మం, గ్యాస్ కంపెనీ యూనియన్ అధ్యక్షులు యేసు, కార్యదర్శి కనకయ్య, మున్సిపల్ రెగ్యులర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మస్తాన్, కాంట్రాక్టు కార్మికుల అధ్యక్షులు ఉప్పల వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో మే డే వేడుకలు



**ఇబ్రహీంపట్నం,మే 01(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఆయా కార్మికుల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మరియమ్మ జిల్లా కార్యదర్శి శ్రీలక్ష్మి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కే కుమార్ మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను విచ్చిన్నం చేస్తూ కార్మికులకు రావలసిన సంక్షేమ నిధులను దారి మళ్లిస్తూ కార్మికులకు ఉపాధి లేక అలమటిస్తూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు గత ప్రభుత్వం సర్కులర్ ని తీసుకొని వచ్చి నిలిపివేసిన పరిస్థితి ఇప్పుడున్న ప్రస్తుత ప్రభుత్వం కుటమి ప్రభుత్వం మేము భవనిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఇప్పుడు సంవత్సర కాలం అవుతున్న దానిమీద పట్టించుకోలేని పరిస్థితి.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో.ఆయా కార్మికులు సాలీసాలన జీతాలతో 6000 రూపాయలు కుటుంబాలను పోషించుకునే లేని పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వము వారికి సబ్సిడీ లోన్లు ఇచ్చి టాక్సు రద్దు చేయాలని సౌకర్యం కల్పించాలని ప్రమాదం భీమా ఇవ్వాలని,కార్మిక హక్కులను వారి యొక్క డిమాండ్లను సక్రమంగా ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## కుల గణనపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి "బీసీనేత" శ్రీనివాస్ గౌడ్ ధన్యవాదాలు



**కూకట్ పల్లి, మే 1(వార్తాప్రభ):**రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేపట్టిన కులగనన తన అసలైన ప్రయోజనాన్ని అందించలేకపోయింది ఆ గణనను ప్రజలు ముందుకు తెచ్చే విషయంలో విఫలమయ్యారు కేవలం చేశామని చెప్పుకునే స్థాయిలో మాత్రమే అది నిలిచిపోయింది. అయితే ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కులగనన చేపడుతానని స్పష్టంగా ప్రకటించడం హర్షనీయ విషయం కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే కులగనన సక్రమంగా ఉండి దేశంలో ప్రతి కులం ఎంత జనాభా కలిగి ఉందో స్పష్టంగా తెలియజేస్తుంది. ఇది బీసీ ఎస్సీ ఎస్టీ మరియు ఇతర సామాజిక వర్గాల సమగ్ర అభివృద్ధికి దారితీస్తుంది.ఈ నేపథ్యంలో రాష్ట్ర బీసీ వర్గాల తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మరియు కేంద్ర ప్రభుత్వానికి బీసీ నాయకుడు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాలలో వికాస్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**<u>పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్</u>**



**తొర్రూరు మే 1(వార్తా ప్రభ)**పదవ తరగతి ఫలితాలలో వికాస్ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని , పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ నిరంతరం శ్రమతో, నూతన ఒరవడి చూపుతున్న వికాస్ పాఠశాలలో పదవ తరగతి – 2025 ఫలితాలలో 100% రిజల్ట్ తో పాటు మొత్తం 77 మంది విద్యార్థులలో 500కు పైగా 37 మంది విద్యార్థులు, 450 కి పైగా 27 మంది విద్యార్థులు, 400 పైగా 13 మంది విద్యార్థులతోపాటు బి.సమత 576/600 (25101018339), సిహెచ్.నికిత 576/600 (2510109177), ఆర్.అక్షిత్ 575 (2510109083) మార్కులు సాధించి విజయకేతనం ఎగరవేశారన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్, డైరెక్టర్లు,ను కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ అభినందించారు.

## పర్యాటక కేంద్రంగా ధనంబోడు బౌద్ధ స్తూపం

<u>అవకాశాలు పుష్కలం</u>

<u>పురావస్తు పరిశోధకులు ఈమని శివ నాగిరెడ్డి</u>

**జగ్గయ్యపేట, మే 1 (వార్తప్రభ)** జిల్లాలో ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన జగ్గయ్య పేట పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద దానికి అవకాశాలు ఉన్నాయని పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి చెప్పారు స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, జిల్లా టిడిపి అధ్య క్షులు నెట్టెం రఘురాం సూచనలు మేరకు ఆయన గురువారం ధనంబోడు బౌద్ధ స్తూపాన్ని, ఆరామాన్ని సందర్శించారు. 2000 సంవత్సరాల నాటి బౌద్ధ క్షేత్రానికి రవాణా పర్యాటక, సౌకర్యాలు కల్పించ దానికి తగు ప్రణాళికను సిద్ధం చేయ టంలో తన వంతు సహకారం అంది స్తానన్నారు. రాష్ట్ర పర్యాటక, కేంద్ర పురావస్తు శాఖ, జగ్గయ్యపేట పుర పాలక సంఘములతో కలిసి తగు ప్రణాళికను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి నిధులు రప్పించటానికి విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ సహకారం కూడా తీసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు.

# కృష్ణాజిల్లా కో- ఆపరేటర్ బ్యాంక్ చైర్మన్‌ని కలిసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్



**మచిలీపట్నం,మే 1 (వార్తాప్రభ) :** కృష్ణా కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన మాజీ మంత్రి నెట్టెం రఘురాం ని మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేముల శివాజీ, కృష్ణాజిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్, తెలుగు రైతు మచిలీపట్నం టౌన్ సెకరెటరీ బడే రమణ . ఈ సందర్భంగా కృష్ణా జిల్లా కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులుగా నియమింపబడినందుకు ఆయనను ఘనంగా సత్కరించారు. కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అనేక సేవలు చేసిన రఘురాం ని తెలుగుదేశం పార్టీ తగిన గుర్తింపు ఇచ్చిందన్నారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకులుగా తెలుగుదేశం పార్టీ గౌరవిస్తుందని ప్రతి ఒక్క కార్యకర్త నాయకులని తెలుగుదేశం పార్టీ లో గుర్తింపు ఉంది అన్నారు.

# మే డే సందర్భంగా మానవత కార్యాలయంలో వేడుకలు కార్మికునికి సన్మానం



**హనుమాన్ జంక్షన్, మే 1 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు రోడ్ లోని మానవత ఏర్పాటు చేసిన మంచినీటి చలివెంద్రంలో గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. మండుతున్న మండుటెండల్లో అల్లాడుతున్న ప్రజానీకానికి తమ పర్యవేక్షణలో దాతలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సహకారంతో మజ్జిగ పంపిణీ చేసినట్లు మానవత రాష్ట్ర చైర్మన్ మారుబొయిన కోటేశ్వరరావు తెలిపారు, గురువారం నాడు మానవత పూర్వ అధ్యక్షురాలు డాక్టర్ లలితా కామేశ్వరి వితరణ చేసినట్లు చెప్పారు. కాగా గురువారం ఏలూరు రోడ్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్మికులు సెంట్రింగ్ మేస్త్రి రాజనాల సురేష్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ గూడపాటీ జయ రామచంద్రరావు, పాబోలు గణేష్ బాబు, ఘంటా ఇందిరాదేవి, బాణాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకుని శిక్షిస్తాం: అమిత్ షా



**న్యూఢిల్లీ, మే 1 (వార్తాప్రభ) :** ఉగ్రవాదాన్ని అంతం చేసేంతవరకూ తమ పోరాటం కొనసాగుతు ందని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా గురువారం పేర్కొన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా వెతికి పట్టుకుని శిక్షిస్తాం అమిత్ షా వెల్లడించారు. ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పడం ఖాయమని అమిత్ షా తెలిపారు. దాడిసి చేసి తప్పించుకున్నాం అని అనుకుంటే అది పొరపాటేనని అన్నారు. ఇది మోదీ సర్కార్ అని.. దాడికి కారణమైన ప్రతి ఒక్కరూ మూల్యం చెల్లించుకోవాల్సిందేనని అమిత్ షా పేర్కొన్నారు.

# మార్చికల్లా ఫ్లైఓవర్ పూర్తి చేసి ప్రజలకు అంకితం : ఎంపీ బాలశౌరి

● ఎమ్మెల్యే రాము కూటమి నేతలతో కలిసి.. రైల్వే గేట్లపై ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి



**గుడివాడ,మే 1 (వార్తాప్రభ) :** గుడివాడ పట్టణానికి కీలకమైన రైల్వే గేట్లపై ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు వచ్చే ఏడాది మార్చి కల్లా పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరీ తెలిపారు. పట్టణంలో రైల్వే గేట్లపై నిర్మితమవుతున్న ఫ్లేవర్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, కూటమి నేతలతో కలిసి ఎంపీ బాలశౌరీ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకు సమస్యలు ఎదురైతే, తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఎంపీ సూచించారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వస్తే సహించేది లేదని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎంపీ వల్లభనేని బాలశౌరి మీడియాతో మాట్లాడుతూ సంతృప్తికరంగ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 60% పైగా నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఒకటి రెండు చోట్ల అడ్డంకిగా ఉన్న భూ సేకరణసమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. ప్రధానంగా రైల్వే గేట్ల వద్ద నిర్మాణాలకు అనుమతుల మంజూరు కూడా త్వరలో పూర్తి కావస్తుందన్నారు. రానున్న పది మాసాలలోపు నిర్మాణ పనులు పూర్తి అవుతాయని, అనంతరం అండర్ పాస్ పనులు కూడా త్వరగతిన మొదలుపెడతామని ప్రజలకు ఎంపీ బాలశౌరి భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, నేషనల్ హైవే ఏఈ శరత్, ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు, కన్సల్టెన్సీ ఇంజనీర్ నిరంజన్ గుడివాడ పట్టణంలోని కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● ఎన్టీఆర్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే.. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ పలు ఆటలు ఆడిన ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,మే 1 (వార్తాప్రభ) :** క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటుగా.. మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను గురువారం ఉదయం భార్య వెనిగండ్ల సుఖదతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. జీవితాన్ని ఆనందంగా గడపడంలో క్రీడలు కూడా దోహదం చేస్తాయన్నారు. నేటి కాలంలో ప్రైవేటు విద్యాసంస్థల్లో చిన్నారులు క్రీడలకు దూరం కావడం బాధాకరమన్నారు. మహనీయుడు ఎన్టీఆర్ మంచి సంకల్పంతో స్థాపించిన స్టేడియాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాము అన్నారు. నెలరోజుల పాటు జరిగే సమ్మర్ కోచింగ్ క్యాంపులో 14 అంశాలలో శిక్షణ ఇస్తున్నట్లు ఎన్టీఆర్ స్టేడియం కమిటీ పెద్దలు తెలియజేశారు. అనంతరం క్రీడాకారులకు ప్రోత్సాహ బహుమతులు అందించిన ఎమ్మెల్యే రాము.. వివిధ క్రీడాంశాలను ప్రారంభించి.. చిన్నారులతో కలిసి ఆటలు ఆడుతూ వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, కమిటీ సభ్యులు డాక్టర్ పొట్లూరు వంశీకృష్ణ, జీవితకాల సభ్యులు పిన్నమనేని వెంకటరామయ్య, దొప్పలపూడి రవికుమార్, ప్రవీణ్ కుమార్ జైన్, బొగ్గరపు తిరుపతయ్య, డిఎస్డిఓ ఝాన్సీ, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, వివిధ క్రీడల కోచ్ లు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, పలువురు పట్టణ ప్రముఖులు, స్టేడియం కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడే వేడుకలు




**రాజాం,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక బస్టాండ్ ఆవరణలో రాజాం మోటార్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ ఎఐటియుసి అనుబంధం మేడే వేడుకలను ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మజ్జి కృష్ణ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్, సిపిఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి కనకరాజు, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఉమామహేశ్వరరావు, తిరుపతిరావు, జట్టు కలసిలు తదితరులు పాల్గొన్నారు . గవర్నమెంట్ హాస్పిటల్ లో పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులు యూనియన్ ఆధ్వర్యంలో మేడ జెండాను ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్ ఆవిష్కరించారు. కార్మికులు పోరాటాల వల్లే విజయం సాధించవచ్చునని అన్నారు.

# షర్మిల పై ఒన్‌టౌన్‌లో బిజేపి ఫిర్యాదు




**గుడివాడ,మే 1 (వార్తాప్రభ) :** ప్రధాన మంత్రి మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై బిజేపి నాయకులు యర్రపోతు అర్జున్ స్థానిక ఒన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజేపి జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు కొత్త కిరణ్ కుమార్, జిల్లా విశ్వకర్మ కౌశల్ యోజన కన్వీనర్ జి.రాజా, పట్టణ ఉపాధ్యక్షులు పోలాసి సాయి రమేష్, బిజేవైఎస్ ప్రధాన కార్యదర్శి దిమ్మిటి రాజేంద్రప్రసాద్, పార్టీ నేతలు కొమ్మన శ్రీనివాసరావు, ఆముదాలపల్లి గోపి, పెనుమోతు వంశీకృష్ణ, గంజి చంద్రధర్, బడుగు రాము తదితరులు పాల్గొన్నారు. తక్షణమే షర్మిలపై చర్యలు తీసుకోవాలని నేతలు విజ్ఞప్తి చేశారు.

# లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,మే 1 (వార్తాప్రభ) :** స్థానిక 23, 24 వార్డుల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ఉదయం ప్రభుత్వ పింఛన్లు పంపిణీ చేశారు. వార్డుల్లోని లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన భార్య సుఖదతో కలిసి పింఛన్ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. వితంతు, వృద్ధాప్య, దివ్యాంగులకు ఆర్థిక భరోసా ఉండేలా పింఛన్లను పెంచినట్లు, ఆ మొత్తాన్ని సకాలంలో వారికి అందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, పొట్లూరి కృష్ణారావు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి నీటి ఎద్దడి సవాళ్లను ప్రణాళికాబద్ధంగా అధిగమిద్దాం

● నీటి కొరత ఉన్న ప్రాంతాలను మ్యాపింగ్ చేయండి ● తాగు నీటి సరఫరాపై రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో వార్ రూమ్స్ ఏర్పాటు చేయాలి ● ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**మంగళగిరి,మే 1 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాల్లో వేసవిలో ఎదురయ్యే తాగు నీటి సరఫరా సవాళ్లను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి స్థాయి సంసిద్ధతతో ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్. శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీటి సంరక్షణ పట్ల ప్రజల్లోనూ అవగాహన కల్పించాలని చెప్పారు. తాగు నీటి సరఫరాపై రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక వాటర్ వార్ రూమ్ లు ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోజువారీ నీటి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాలని ఆదేశించారు. వేసవిలో నీటి ఎద్దడిపై గురువారం మంగళగిరిలో ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఒక్క చుక్క వర్షపు నీటిని వృథా చేయకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. వర్షపునీటి సేకరణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి. ఇంటింటికీ, కమ్యూనిటి భవనాలకు వర్షపు నీటి హార్వెస్టింగ్ పద్ధతులు ఏర్పాటు చేయాలి. తాగు నీటి అవసరాల కోసం, భవిష్యత్తు తరాల కోసం నీటి నిల్వను పెంచేలా చర్యలు తీసుకోవాలి. ఉపాధి హామీ పథకం ద్వారా వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రతి గ్రామంలో ఫిల్టర్ బెడ్లను పరిశీలించి, అవసరమైన మరమ్మత్తులు చేసి శుద్ధమైన నీటిని ప్రజలకు అందించే ఏర్పాటు చేయాలి.




# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు..









**గుడివాడ,మే 1 (వార్తాప్రభ) :** కార్మికుల శ్రమ శక్తి లేనిదే దేశ అభివృద్ధి ఉండదని ఎంపీ వల్లభనేని బాలసౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ తాలూకా ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జైన్ సత్రంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ మేడే వేడుకల్లో కూటమి నేతలతో కలిసి ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎంపీ బాలసౌరి, ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకమన్నారు. కార్మిక, కర్షక శక్తి లేనిదే సమాజ నిర్మాణం ఉండదన్నారు. జగన్ హయాంలో కార్మిక వ్యవస్థని నిర్వీర్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో కార్మిక వ్యవస్థ తిరిగి ఊపిరి పోసుకుంటుందన్నారు. కార్మిక వర్గాలకు పెద్దపీట వేసేలా కూటమి ప్రభుత్వం కోటి మందికి బీమా సౌకర్యం కల్పించడంతోపాటుగా, వారి అభ్యున్నతికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లూరి డాల్ఫిన్, కార్యదర్శి పెనుమూడి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు గోకరకొండ హరినాథ్, కోశాధికారి మద్దాలి నాగరాజారావు, పెద్ద సంఖ్యలో కార్మికులు, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**బిజెపి పార్టీ ఆధ్వర్యంలో.. :** స్థానిక బస్టాండ్ సెంటర్లో మేడే సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్మికులకు, శ్రామికులకు, ఎర్ర తువాలుతో సన్మానం చేసి ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు డా. మాచర్ల రామకృష్ణ (ఆర్‌కె) మాట్లాడుతూ కార్మికుడు లేనిదే ప్రపంచం అంతా అస్తవ్యస్తవం అయిపోతుందని, అలాంటివారికి మన దేశ నాయకులు వారికి ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మి నారాయణ (గాంధీ), కృష్ణాజిల్లా కన్వీనర్ అంగడాల సతీష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోనం గోపిక, రాజు, లంక రాంబాబు, గాదె చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**కార్పెంటర్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో.. :** పెద్ద వీధి, కుమ్మరి చెరువు వద్ద గురువారం మేడే సందర్భంగా శ్రీ విశ్వ కళాభవన నిర్మాణ కార్పెంటర్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జనసేన నాయకులు కందులు రవి (ఇమేజ్) విచ్చేసి జండాను ఆవిష్కరించి భవన నిర్మాణం నిమిత్తం 10,000 రూపాయల చెక్ ని విరాళంగా అందించారు. తదుపరి కార్పెంటర్ వర్కర్స్, వడ్రంగం వృత్తిలో కొనసాగుతున్నటువంటి 60 సంవత్సరాల పైబడిన వారికి 12 మంది వృద్ధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎలమర్తి సామ్యూల్, అధ్యక్షులు కోరం రాజు, రామనాగు రామకృష్ణ, కొమ్ముకూరి ప్రభుదాసు, దగాని అశోక్ బాబు, మహమ్మద్ తాహెర్ భాష, సెగళ్ళు సత్యనారాయణ, దిల్లాజ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**రాధా రంగ మిత్ర మండలి ఆధ్వర్యంలో.. :** కార్మిక బంధు కందురు అంకిరెడ్డి జ్ఞాపకార్థం రాధా రంగ మిత్రమండలి ఆధ్వర్యంలో కందురు చలమారెడ్డి మరియు కూరాకుల బాబీల సౌజన్యంతో 40 మంది కార్మికులకు వస్త్రదానం మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా క్రమం తప్పకుండ కార్మికులకు అండగా నిలిచిన అంకిరెడ్డి పేరిట ఈ కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. కార్మికుల కృషి వల్లే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఇందులో ముఖ్యంగా బీసీ కార్మికుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, పాలంకి సారధి, కంచన సుబ్రహ్మణ్యం, నరసింహారావు, ఆడిటర్ కిషోర్, అర్బన్ బ్యాంక్ మేనేజర్ షేక్ తాజుద్దీన్, వేమూరి త్రినాథ్, నాగేశ్వరరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో.. :** స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో, నూతన పురపాలక సంఘ కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, సిద్ధబూసి గోడౌన్, మార్కెట్ యార్డు, సివిల్ సప్లైల వద్ద ఏర్పాటు చేసిన కార్మిక జెండాను ఏ.ఐ.టి.యు.సి, సిపిఐ ఏరియా కార్యదర్శి గూడపాటి ప్రకాశ్‌బాబు, చింతలూరి సత్యనారాయణ, దుంపల వెంకటనరసింహారావు, రంగారావులు జెండాలను ఎగురవేశారు. అనంతరం ఏ.ఐ.టి.యు.సి నాయకులు ర్యాలీగా పట్టణంలో పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మే డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హమాలిస్ జిల్లా కార్యదర్శి దుంపల వెంకట నరసింహారావు, ఎం.పద్మారావు, కె.శ్రీను, భూషయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమమే జేఏసీ లక్ష్యం: బీసీ వెల్ఫేర్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు

● బీసీలంతా ఒక్కటే అనే భావన రావాలి: రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.చప్పిడి వెంకటేశ్వరరావు




**తాడేపల్లిగూడెం,మే 1 (వార్తాప్రభ) :** బీసీల సంక్షేమమే లక్ష్యంగా బీసీ వెల్ఫేర్ జేఏసీ పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం నీలాద్రిపురం గ్రామంలో జరిగిన రాష్ట్ర బీసీ జేఏసీ కార్యవర్గ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా బీసీ వెల్ఫేర్ జేఏసీ జిల్లా అధ్యక్షులుగా నీలాద్రి పురం సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావును, రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆది శేషు నిమించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్నత విలువలు నిబద్ధత గల వ్యక్తులతో సమాజ సేవే పరమావధిగా బీసీ వెల్ఫేర్ జేఏసీ ప్రయాణం సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రామాణిక లక్ష్యాలను నిర్దేశించుకుని నిర్దిష్టమైన ప్రణాళికతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీల ఐక్యతకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. బీసీలలో కేవలం ఓ పది,పదిహేను కులాల వాళ్ళు మాత్రమే ప్రాధాన్యత సంతరించుకున్నాయని అలా కాకుండా అట్టడుగు వర్గాలకు చెందిన బీసీలను సైతం ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చేసేందుకు తమ సంఘం ప్రయత్నాలు సాగిస్తుందని ఆదిశేషు వివరించారు.దీనిలో భాగంగా తాను బుడ బుక్కల, మేదర, జంగం,వంటి పది కులాలకు పైగా సంబంధించిన డాక్యుమెంటరీ రూపొందించడం జరిగిందన్నారు. సభాధ్యక్షులు బీసీ వెల్ఫేర్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కులాలు ఏవైనా బీసీలంతా ఒక్కటేనని, ఈ భావన ప్రతి ఒక్కరిలోనూ పెంపొందించాలని జేఏసీ కృషి చేస్తుందని తెలిపారు.విద్య వైద్య రంగాలలో బీసీలను అభివృద్ధి చేసేందుకు తగిన ప్రణాళికలతో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. బీసీలలో అట్టడుగు వర్గాల వారిని సైతం వెలుగులోకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి జేఏసీ తరఫున కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి రఘు మాట్లాడుతూ బీసీ జాతి ఔన్నత్యం కోసమే జేఏసీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎందరో మేధావులు నిజాయితీ గల వ్యక్తులు ఈ జేఏసీలో తమ వంతు పాత్రను పోషిస్తూ బీసీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి ఎన్నో జయప్రయాసలకు వచ్చి ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి సమాచార బీసీ జేఏసీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర బీసీ వెల్ఫేర్ జేఏసీ కార్యదర్శి పాలిక వేణుబాబు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల ఆదిశేషు రూపంలో విశిష్టమైన వ్యక్తి నాయకునిగా ఉన్నారని ఆయన సహచర సభ్యులకు సోదర భావంతో సూచనలు అందిస్తూ సంఘాన్ని ముందుకు తీసుకెళున్నారని కొనియాడారు. జనాభాలో 50% పైగా ఉన్న బీసీలు ఐక్యత సాధించి విద్యారంగంలో అభివృద్ధి చెందినప్పుడే రాజ్యాధికారానికి చేరువగలమని సూచించారు. పశ్చిమ గోదావరి జిల్లా నూతన అధ్యక్షుడు రాజమహేంద్రవరపు లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గం సూచించిన విధంగా బీసీల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నీలాద్రిపురం గ్రామ సర్పంచ్ గా తాను ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైన లక్ష్మణరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభినందించారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం నీలాద్రిపురం గ్రామంలో జరిగిన జిల్లా బిసి సమావేశంలో జిల్లా అధ్యక్షుడుగా లక్ష్మణరావు, జిల్లా కార్యదర్శులుగా కె . ఎస్.డి.ప్రసాద్ తాడేపల్లిగూడెం,కొల్లా వెంకటేశ్వ రావు పాలకొల్లు,, అలాగే తణుకు నియోజకవర్గం అధ్యక్షులుగా జాన శ్రీనివాసరావు (సూర్య ), తణుకు మండలం అధ్యక్షులుగా వేల్పూరి రమేష్ లకు నియామక పత్రాలు రాష్ట్ర అధ్యక్షులు అందజేయడం కె .ధనలక్ష్మి బిసి జేఏసీ స్టేట్ జాయింట్ సెక్రటరీ, పి.మల్లేశ్వరావు రాష్ట్ర కార్యదర్శి,పాలిక మోహన కుమార్ తూర్పు గోదావరి జిల్లా కోశాధికారి,పెచ్చెట్టి విమల పశ్చిమ గోదావరి జిల్లా మహిళా అధ్యక్షరాలు, జొన్నాదుల శ్రీనివాస్ రాష్ట్ర రజక సంఘం ప్రధాన కార్యదర్శి, తదితరులు హాజరయ్యారు.

# శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి 85 వ జన్మదిన వేడుకలు..



**పెనుగంచిప్రోలు,మే 1 (వార్తాప్రభ) :** విశ్వమాత స్వరూపులు, ఆధ్యాత్మిక విశ్వ గురువు, సైంటిఫిక్ సెయింట్ శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి 85వ జన్మదిన వేడుకలు పెనుగంచిప్రోలు లోని వారి దివ్యక్షేత్రం స్ఫూర్తి యూనివర్స్ లో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ సంకురాత్రి చంద్రశేఖర్ విచ్చేశారు. శ్రీగురుదేవులతో వారికి దశాబ్దాల అనుబంధం ఉందని, వారి బోధనలే తన జీవితానికి మార్గదర్శకాలని అన్నారు. సభాధ్యక్షులు ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తన పుట్టినరోజు నుంచే కొత్త సంవత్సరం క్యాలండర్ మొదలవుతుందని, ఆయువు తరుగుతూ వెళుతుందని, ఆ విషయం గ్రహించి సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ జీవితాన్ని సఫలం చేసుకోవాలనే శ్రీగురుదేవుల బోధనలను తెలిపారు. ఆత్మీయ అతిథి శతావధాని పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిత్యం యోగాసన ప్రాణాయామ మెడిటేషన్ సాధన చేయాలనేది శ్రీ గురుదేవుల ఆకాంక్ష అన్నారు. శ్రీగురుదేవులకు స్వీకరణ అనేది లేదని, మనం చేసే ధ్యాన సాధనే వారు కోరుకునే గురుదేక్షిణ అని తెలియజేశారు. మరో గౌరవ అతిథి మాజీ ఏం ఎల్ సి మాధవ్ శ్రీగురుదేవులు రచించిన గ్రంథాల విశిష్టతను తెలియజేశారు. వారు స్ఫూర్తి కుటుంబంలో సభ్యునిగా చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ వేదికపై స్ఫూర్తి కుటుంబ సీనియర్ యోగా ఇన్స్ట్రక్టర్ ప్రతాప్ రాసిన యోగ స్ఫూర్తి పుస్తకా విష్కరణ జరిగింది. కార్యక్రమం అనంతరం విచ్చేసిన వారందరికీ మహాప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమం శ్రీగురుదేవుల దివ్య ఆశీస్సులు, అనుమతితో ఏర్పడి, వారి ప్రిసెప్ట్, కాన్సెప్ట్ అయిన ధ్యాన మనో ప్రస్థాన విధానం ప్రచారిస్తూ, మానవత్వ ఆత్మీయ సమాజ నిర్మాణానికై కృషి చేస్తున్న స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగింది.

# సబ్సిడీ పై రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ



**జి.కొండూరు,మే 1 (వార్తాప్రభ) :** రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఎం.రామ్ కుమార్ గురువారం తెలిపారు.మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ కార్యక్రమంలో రైతులకు ట్రాక్టర్ తో లాగే పనిముట్లను రైతులకు అందజేశామన్నారు.88 మంది రైతులు ధరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు 63 మంది రైతులకు బ్యాటరీ స్ప్రేయర్, ట్రాక్టర్ పనిముట్లు,రోటోవేటర్లు, తైవాన్ స్ప్రేయర్లు అందజేయడం జరిగిందని వెల్లడించారు.వెల్లటూరల గ్రామం టీడీపీ యువ నాయకులు పచ్చిగోళ్ళ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లను సబ్సిడీ పై రైతులకు వ్యక్తిగతంగా మంజూరు చేయటం సంతోకరమని అన్నారు.సబ్సిడీపై అందిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను రైతులు సద్వినియోగించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక చట్టాలు ఐక్యంగా పోరాడాలి-బుడ్డి రమేష్

● మైలవరం లో సిపిఐ,ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే వేడుకలు





**మైలవరం,మే 1 (వార్తాప్రభ) :** కార్మిక వర్గం మొత్తం ఏకమై నాలుగు లేబర్ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఏఐటియుసి మైలవరం నియోజకవర్గ కార్యదర్శి, సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్ పిలుపునిచ్చారు.సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యం లో గురువారం మైలవరం మండల వ్యాప్తంగా ప్రపంచ కార్మిక దినోత్సవం(మే డే) వేడుకలు ఘనంగా జరిగాయి.మైలవరం పట్టణంలోని పార్టీ కార్యాలయం కార్మిక భవన్ పై, ఆర్ డబ్ల్యూ ఎస్ (RWS) కార్యాలయం వద్ద,కనిమెర్ల, పార్వతీపురం పోరాట నగర్ లో పార్టీ పతాకాలను ఆవిష్కరిం చారు.మైలవరం సెంటర్లో అమరవీరుల సూపం వద్ద నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్ పార్టీ పతాకావిష్కరణ చేశారు.మైలవరం మండలం సిపిఐ పార్టీ కార్యదర్శి బుద్ధారపు వెంకట్రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బుడ్డి రమేష్ ప్రసంగిస్తూ ఎంతోమంది ప్రాణత్యాగా లతో సాధించుకున్న కార్మిక హక్కులను నాలుగు నల్ల చట్టాల ద్వారా విభజించి బడా కార్పొరేట్ల కు అనుకూలంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ సహాయ కార్యదర్శి బానోతు పెద్ద బాలు నాయక్, కారుమూరు రత్నకుమారి, భూక్య సోములు, ఆంబోతు నాగు, భూక్య అయ్య ఎంపీటీసీ సభ్యులు, సంధిపాము మహేష్, దేవరకొండ కన్నయ్య, షేక్ జిలాని, షేక్ సుభాని, జి.సురేష్, భూక్య యేసు, జి.ప్రసాద్, ఆర్.ప్రసాద్, జయరాజు, జె.రాజు తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షురాలు షర్మిల పై దాడికి యత్నించటం హేయం : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లు



**హనుమాన్ జంక్షన్,మే 1 (వార్తాప్రభ) :** ప్రధాని నరేంద్ర మోడీ ఏ ముఖం పెట్టుకుని అమరావతికి వస్తున్నారని పదేళ్ల క్రితం తెలుగుదేశం పాలనలో శంకుస్థాపన సందర్భంగా మట్టి నీరు ఇచ్చి వెళ్లారని 10 సంవత్సరాల తర్వాత సున్నం వేయడానికి వస్తున్నారా అని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడటం నూటికి నూరు శాతం నిజమేనని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పిసిసి అధ్యక్షురాలు స్పందన పై బిజెపి బిజెవైఎం, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ పై పిసిసి అధ్యక్షురాలిపై దాడికి ప్రయత్నించడం సిగ్గుచేటని అన్నారు.ఒక మహిళ అని చూడకుండా బీజేపీ కార్యకర్తల ప్రవర్తన వీధి రౌడీల్లా ఉందని అన్నారు. స్వతంత్ర సంగ్రామంలో ఎంతో విశిష్టత ఉన్న ఆంధ్ర రత్న భవన్ పై దాడి అంటే సాక్షాత్తు జాతిపిత పై దాడి అని అన్నారు. స్వాతంత్ర సంగ్రామం ఏమాత్రం తెలియని వారి చేష్టలు ఇలానే ఉంటాయన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరచి బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అమరావతికి జరిగిన అన్యాయాన్ని గ్రహించాలని కోరారు. ప్రధాని మోదీ తప్పును పునరావృతం కాకుండా కేవలం పునః శంకుస్థాపన మాత్రమే కాకుండా ఐదు లక్షల కోట్లు ప్యాకేజీ ఇచ్చి రాష్ట్రాన్ని కాపాడాలని గొల్లు కృష్ణ కోరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు ఒక మహిళ అయి ఉండి పిసిసి అధ్యక్షురాలి పై దాడి ఆంధ్ర రాష్ట్ర మహిళలపై దాడి అని ఇప్పటికైనా బేషరతుగా క్షమాపణ చెప్పాలని గొల్లు కృష్ణ డిమాండ్ చేశారు.

# ఆయనో రాజకీయ రాబంధు

● జగన్ పై మంత్రి సవిత ఫైర్ ● సింహాచలం ఘటన బాధాకరం... ● పగోళ్లకు కూడా ఈ కష్టం రాకూడదు... ● బాధితులకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబు ● ప్రమాదంపై విచారణకు ప్రభుత్వం ఆదేశం ● బాధితులకు ఓదార్పు పేరుతో జగన్ శవ రాజకీయాలు ● ఆయన హయాంలో ఎన్ని ఘటనలు జరిగినా స్పందించలేదు ● బాధిత కుటుంబాలకు అండగా నిలవలేదు : మంత్రి సవిత



**అమరావతి,మే 1 (వార్తాప్రభ) :** జగనో రాజకీయ రాబంధు అని, శవ రాజకీయాలతోనే ఆయన రాజకీయ జీవితం సాగుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. సింహాచలం ప్రమాదం చాలా బాధాకరమని, గోడ కూలిన ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోవడంతో గుండె తరుక్కు పోతోందని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. పగోళ్లకు కూడా ఈ కష్టం రాకూడదని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని వెల్లడించారు. ఇప్పటికే మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సీఎం చంద్రబాబు ఎక్స్ గ్రేషియా ప్రకటించారన్నారు. అలాగే, మృతుల కుటుంబాల్లోని ఒకరికి దేవాదాయ శాఖలోని దేవాలయాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా మరణించిన వారి కుటుంబానికి రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ప్రకటించిందన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే తమ మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయులు, అనగాని సత్యప్రసాద్, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ ఎం. భరత్, దేవస్థానం అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు ఘటనా స్థలానికి వెళ్లారన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలిచారని, ఇప్పటికే ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు సీఎం చంద్రబాబు ఆదేశించారని అన్నారు. నివేదిక రాగానే, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# బంటుమిల్లి మండలం పలు గ్రామాలలో రెపరెపలాడిన ఎర్రజెండా



**కృత్తివెన్ను,మే 1 (వార్తాప్రభ) :** బంటుమిల్లి లో పలుచోట్ల సిఐటియు ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ తాపీ, పెయింటింగ్, ఎలక్ట్రానిక్, కార్పెంటర్, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, ఆటో వర్కర్స్, ఆశా వర్కర్లు, ముఠా కూలీలు, వ్యవసాయ కూలీలు, వివిధ సంఘాల రంగాల వారు జానకిరామపురం, నటరాజ్ థియేటర్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, పంచాయతీ వద్ద, సిపిఎం ఆఫీసు వద్ద, సిపిఎం మరియు సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేసి కార్మికుల రక్తంతో తడిసిన జెండానే ఈ కార్మికుల జెండా అని ఆయన తెలియజేశారు కార్మికులంతా ఐక్యంగా ఉండాలని ఆయన కోరారు దేశంలో 44 కార్మిక సంఘాలు ఉంటే కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా 44 సంఘాలను నాలుగు కోడులుగా విభజించాలని చూస్తుందని ఆయన తెలియజేశారు ఈ నాలుగు కోడుల నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు. రైతు సంఘం నాయకులు గౌరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యతిరేకంగా నడుచుకుంటుందని విద్యుత్తు సవరణ బిల్లు తెచ్చిందని ఆ బిల్లును వెనక్కి తీసుకోకపోతే రైతులు మరింత నిరసనలు తెలియజేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వీరితో పాటు కృష్ణా జిల్లా బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమ్మలపాటి రవి, ఎలక్ట్రికల్ నాయకులు లంకదాసు అజయ్ గోష్, బొడ్డు నాగరాజు, కార్పెంటర్స్ అధ్యక్షులు శేషుబాబు, తాపీ అధ్యక్షులు కాగిత శ్రీను, బాలు, సుజ్ఞానం జనార్దన్ రావు, పొదిలి వెంకన్న, వంగర రాజు, వర్ల శీను, చొప్ప బాజీ పంచాయతీ నాగరాజు తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు


దేవదాయ ధర్మదాయ శాఖ

**శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానము, గుడివాడ**

**బహిరంగ వేలం ప్రకటన**

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, కాకర్లవీధిలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానమునకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములుగా కలిగియున్న గుడివాడ మండలంలో గల పల్లం మాగాణి భూమి కౌలు బహిరంగ వేలం పాట అనగా 3 సంవత్సరములకు అనగా 2025-26 నుండి 2027-28 సం॥ వరకు నందివాడ మండలం, జనార్ధనపురం శ్రీ విశ్వేశ్వరస్వామివారి దేవస్థానం వద్ద ది. 7-5-2025 బుధవారం ఉదయం 11 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీయుత తనిఖీ అధికారి, గుడివాడ వారి పర్యవేక్షణలో బహిరంగ వేలంపాట జరుపబడును. కావున ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవచ్చు.

| వ. నెం. | భూమి ఉన్న గ్రామము | రీ.సర్వే నెంబర్ | విస్తీర్ణం య. సెం. | ధరావత్తు మొత్తం |
|---|---|---|---|---|
| 1 | నూతలపాడు | 187, 188, 189 | 2-25 1/2 | 2,000 |
| 2 | " | 187, 188, 189 | 2-70 | 3,000 |
| 3 | " | 187, 188, 189 | 2-25 | 2,000 |
| 4 | " | 187, 188, 189 | 4-75 | 5,000 |

**కొన్ని ముఖ్యమైన షరతులు :-**

1. ఈ బహిరంగవేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుపబడును.
2. దేవస్థానమునకు ఏ విధమైన బకాయిలు ఉన్నవారు గాని లేదా ఎటువంటి లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. పాటలో పాల్గొనువారు పాటకు ముందుగా తనకు గల స్థిరాస్తి దస్తావేజులు లేక పట్టాదారు పాస్‌పుస్తకం మరియు టైటిల్ డీడ్ హామీగా ఇచ్చి ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొను నిర్ణయం.
4. ఈ వేలం పాట బస్తాల రూపంలో కాకుండా నగదు రూపేణా నిర్వహించబడును.
5. మిగిలిన పాట షరతులు పాట కాలమందు చదివి వినిపించబడును.
6. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించగలరు.
7. వేలం పాటలో పాడుకున్న నగదు మొత్తమును అడ్వాన్స్ రూపంలో ముందుగానే చెల్లించు నిర్ణయం.

గుడివాడ 21-4-2025 ఇట్లు : సం॥ కె.వి. గోపాలరావు కార్యనిర్వహణాధికారి



దేవదాయ ధర్మదాయ శాఖ

**శ్రీ గౌరీశంకరస్వామి వారి దేవస్థానము, గుడివాడ**

**బహిరంగ వేలం ప్రకటన**

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, గౌరీశంకరపురంలో వేంచేసియున్న శ్రీ గౌరీశంకరస్వామివారి దేవస్థానమునకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములుగా కలిగియున్న గుడివాడ మండలంలో గల పల్లం మాగాణి భూమి కౌలు బహిరంగ వేలం పాట అనగా 3 సంవత్సరములకు అనగా 2025-26 నుండి 2027-28 సం॥ వరకు నందివాడ మండలం, జనార్ధనపురం వలివర్తిపాడు సచివాలయం ఆఫీసు వద్ద ది. 7-5-2025 బుధవారం ఉదయం 12 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీయుత తనిఖీ అధికారి, గుడివాడ వారి పర్యవేక్షణలో బహిరంగ వేలంపాట జరుపబడును. కావున ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవచ్చు.

| వ. నెం. | భూమి ఉన్న గ్రామము | రీ.సర్వే నెంబర్ | విస్తీర్ణం య. సెం. | ధరావత్తు మొత్తం |
|---|---|---|---|---|
| 1 | వలివర్తిపాడు | 353 1ఎ<br>328 బి3 | 0-46<br>0-50<br>0-96 | 1,000<br>1,000 |

**కొన్ని ముఖ్యమైన షరతులు :-**

1. ఈ బహిరంగవేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుపబడును.
2. దేవస్థానమునకు ఏ విధమైన బకాయిలు ఉన్నవారు గాని లేదా ఎటువంటి లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. పాటలో పాల్గొనువారు పాటకు ముందుగా తనకు గల స్థిరాస్తి దస్తావేజులు లేక పట్టాదారు పాస్‌పుస్తకం మరియు టైటిల్ డీడ్ హామీగా ఇచ్చి ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొను నిర్ణయం.
4. ఈ వేలం పాట బస్తాల రూపంలో కాకుండా నగదు రూపేణా నిర్వహించబడును.
5. మిగిలిన పాట షరతులు పాట కాలమందు చదివి వినిపించబడును.
6. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించగలరు.
7. వేలం పాటలో పాడుకున్న నగదు మొత్తమును అడ్వాన్స్ రూపంలో ముందుగానే చెల్లించు నిర్ణయం.

గుడివాడ 25-4-2025 ఇట్లు : సం॥ కె.వి. గోపాలరావు కార్యనిర్వహణాధికారి



దేవదాయ ధర్మదాయ శాఖ

**శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానము, గుడివాడ**

**బహిరంగ వేలం ప్రకటన**

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, కాకర్లవీధిలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానమునకు సర్వ హక్కు భుక్తములుగా కలిగియున్న గుడివాడ మండలంలో గల పల్లం మాగాణి భూమి కౌలు బహిరంగ వేలం పాట అనగా 3 సంవత్సరములకు అనగా 2025-26 నుండి 2027-28 సం॥ వరకు గుడివాడ, దొండపాడు రోడ్‌లో గల కఠారి సత్యంగారి తోటవద్ద ది. 7-5-2025 బుధవారం ఉదయం 10 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీయుత తనిఖీ అధికారి, గుడివాడ వారి పర్యవేక్షణలో బహిరంగ వేలంపాట జరుపబడును. కావున ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనవచ్చు.

| వ. నెం. | భూమి ఉన్న గ్రామము | రీ.సర్వే నెంబర్ | విస్తీర్ణం య. సెం. | ధరావత్తు మొత్తం |
|---|---|---|---|---|
| 1 | వలివర్తిపాడు | 426/1 | 2-25 | 2,000 |

**కొన్ని ముఖ్యమైన షరతులు:-**

1. ఈ బహిరంగవేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుపబడును.
2. దేవస్థానమునకు ఏ విధమైన బకాయిలు ఉన్నవారు గాని లేదా ఎటువంటి లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. పాటలో పాల్గొనువారు పాటకు ముందుగా తనకు గల స్థిరాస్తి దస్తావేజులు లేక పట్టాదారు పాస్‌పుస్తకం మరియు టైటిల్ డీడ్ హామీగా ఇచ్చి ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొను నిర్ణయం.
4. ఈ వేలం పాట బస్తాల రూపంలో కాకుండా నగదు రూపేణా నిర్వహించబడును.
5. మిగిలిన పాట షరతులు పాట కాలమందు చదివి వినిపించబడును.
6. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించగలరు.
7. వేలం పాటలో పాడుకున్న నగదు మొత్తమును అడ్వాన్స్ రూపంలో ముందుగానే చెల్లించు నిర్ణయం.

గుడివాడ 25-4-2025 ఇట్లు : సం॥ కె.వి. గోపాలరావు కార్యనిర్వహణాధికారి



**గ్రామ పంచాయితీ కార్యాలయం, రామన్నపేట**

**టెండరు ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం. /2025 తేది. 25.02.2025.

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, రామన్నపేట గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2025 నుండి 31.03.2026 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.02.03.2025 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2025 నుండి 31.03.2026 వరకు | రూ.1000/- |

నోట్ :-

1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- మురాల కవిత, సర్పంచ్, రామన్నపేట, గ్రామ పంచాయితీ
సం/- నక్కిన రుద్రవేణి, కార్యదర్శి, రామన్నపేట, గ్రామ పంచాయితీ


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188